# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 156 | హైదరాబాద్ | బుధవారం 10-12-2025 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

పాక్‌లో చెక్‌పోస్ట్‌పై ఉగ్రదాడి..
## ఆరుగురు సైనికులు మృతి

## నేటి భారతం

- ఇల్లు కట్టడం, పెళ్లి చేయడం... సొమ్ముకంటే సహనం ఎక్కువగా కావాల్సిన పనులు..
- ప్రేమ, పట్టుదల, బాధ్యత ఉన్నప్పుడే ఇవి శాశ్వతంగా నిలబడతాయి.
- ఇల్లు గోడలతో నిలుస్తుంది... పెళ్లి నమ్మకంతో నిలుస్తుంది.
- రెండింటికీ పునాది ఒకటే స్థిరమైన మనసు.
- ఇల్లుకట్టడమూ, పెళ్లిచేయడమూ ఒకే పాఠం చెబుతాయి..
- నిర్మించడం కంటే, నిలబెట్టుకోవడమే అసలైన కళ.
- ఇల్లు, పెళ్లి ఈ రెండూ మొదట ఆనందంగా ప్రారంభమవుతాయి..
- కానీ వాటి అసలు అందం రోజువారీ కాపాడటంలోనే వెలుగుతుంది.
- ఇల్లుకట్టినా, పెళ్లి చేసినా... శాంతి, సహనం, సమన్వయం లేకపోతే ఏ నిర్మాణమూ నిలవదు..
- సామాన్యుల కోసం ప్రభుత్వం పనిచేయకపోతే.. లక్షలాదిమందికి నిలువ నీడ కష్టమే..

- ఎం వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు

భారత్‌లో మైక్రోసాఫ్ట్
# అత్యంత భారీ పెట్టుబడి..

సత్య నాదెళ్ల కీలక ప్రకటన

- భారత్‌లో రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడి ప్రకటించిన మైక్రోసాఫ్ట్
- ప్రధాని మోదీతో భేటీ అనంతరం సీఈఓ సత్య నాదెళ్ల వెల్లడి
- ఆసియాలోనే ఇదే అతిపెద్ద పెట్టుబడి అని ప్రకటన
- ఏఐ మౌలిక వసతులు, నైపుణ్యాల అభివృద్ధికి ఈ నిధులు



11లో



11లో

# అక్కడకు వెళ్లవద్దు

అయ్యప్ప భక్తులకు
కేరళ అటవీ అధికారుల కీలక సూచన

- ఉరళ్‌కుళి జలపాదాన్ని సందర్శించవద్దని సూచన
- వన్యప్రాణుల దాడులు, తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న అధికారులు
- భక్తుల భద్రత దృష్ట్యా సన్నిధానం సూచన జారీ చేసిన స్పెషల్ డ్యూటీ రేంజ్ ఆఫీసర్



11లో

చిరంజీవి, జెనీలియా సహా
# సినీ ప్రముఖులతో సీఎం భేటీ

- గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రి సమావేశం
- భేటీలో పాల్గొన్న చిరంజీవి, జెనీలియా, అమల, అల్లు అరవింద్, దిల్ రాజు
- స్క్రిప్ట్‌తో వచ్చి సినిమాలు పూర్తి చేసుకుని వెళ్లాలని వ్యాఖ్య

## తిరుమలలో ఏఐ టెక్నాలజీ..

* శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం
* తిరుమలలో అందుబాటులోకి ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం
* శ్రీవారి భక్తుల దర్శన సమయాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం



11లో



11లో

రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో
తెలంగాణ తల్లి విగ్రహాలను
# ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

* ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు
* 33 జిల్లాల కోసం రూ. 5.80 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
* గ్లోబల్ సమ్మిట్ వేదికగా విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించిన సీఎం రేవంత్



స్థానిక సంస్థల ఎన్నికలు..
# తెలంగాణలో స్కూళ్లకు 6 రోజుల సెలవు


- తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు
- తొలి, మూడో విడత పోలింగ్ కారణంగా నాలుగు రోజుల సెలవులు
- రెండో విడత పోలింగ్ వారాంతంలో రావడంతో కలిసి వచ్చిన సెలవులు

11లో


స్క్రబ్ టైఫస్‌పై
# ప్రత్యేక టాస్క్‌ఫోర్స్..

కట్టడికి సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ వ్యాప్తిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- అధ్యయనం కోసం జాతీయ స్థాయి నిపుణులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సీఎం ఆదేశం
- రాష్ట్రంలో 1,592 స్క్రబ్ టైఫస్ కేసులు, చిత్తూరులో అత్యధికం
- సీజనల్ వ్యాధులు 48 శాతం తగ్గుముఖం పట్టాయని తెలిపిన అధికారులు
- అపరిశుభ్రతే అసలు జబ్బని, ప్రజల్లో చైతన్యం పెంచాలని సీఎం సూచన



11లో



11లో

రేవంత్ రెడ్డి లక్ష్యాలు విన్నాక
చైర్మన్ పదవిని
## తిరస్కరించలేకపోయా

- స్కిల్ యూనివర్సిటీకి చైర్మన్‌గా ఉండాలని రేవంత్ రెడ్డి కోరితే మొదట కుదరదని చెప్పానని వెల్లడి
- ఆయన విజన్ విన్నాక విజ్ఞప్తిని తిరస్కరించలేకపోయానన్న ఆనంద్ మహీంద్రా
- తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ ప్రజలు కేంద్రంగా రూపొందించారన్న మహీంద్రా

# రుణాల రద్దు ఎన్నాళ్లు... ఎన్నేళ్లు

ఈమధ్య కాలంలో బ్యాంకులు తరచుగా వార్తల్లోకొస్తున్నాయి. హెడ్‌లైన్స్‌గా మారుతున్నాయి. దానికి ముఖ్యమైన కారణం.. మొండి బకాయిలు. బ్యాంకింగ్ భాషలో ఎన్‌పీఏ.. నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ అంటారు. ఈ వారం లబ్ డబ్బులో ఎన్‌పీఏ గురించి తెలుసుకుందాం.బ్యాంకులు అనేక విధాలుగా లోన్లు ఇస్తూ ఉంటాయి. పెద్ద మొత్తంలో లోన్లు తీసుకుని అవి ఎగ్గొట్టి కొందరు, బకాయిలు తీర్చే స్థోమత లేక కొందరు... ఇలా చాలామంది బ్యాంకులకు మోత మోగిస్తున్నారు. వీటినే మొండి బకాయిలు అంటారు. అయితే రిజర్వు బ్యాంకు చెబుతున్న దాని ప్రకారం బ్యాంకులకు తామిచ్చిన రుణాలకు వాయిదాలు తిరిగి రాకపోతే వాటిని ఎన్‌పీఏ అంటారు.2008 సెప్టెంబర్‌లో భారతదేశంలో మొండి బకాయిల విలువ రూ. 53,917 కోట్లు ఉండగా పది సంవత్సరాలకు.. అంటే 2018 నాటికి రూ. 8,40,958 కోట్లకు అమాంతం పెరిగిపోయింది.ఏకంగా ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు. దేశంలోని 21 ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఇదీ పరిస్థితి. ఇంత డబ్బు ఉంటే దేశంలో ఉన్న రైతులకు చాలా వరకు రుణ మాఫీ చేసేయొచ్చు. తాగునీటికి కటకటా అంటున్న ప్రజలకు ప్రతి రోజూ మంచి నీరు సరఫరా చేయొచ్చు.సామాన్యుల ఊహకు కూడా అందనంత అప్పులు తీసుకుని వాటిని ఎగ్గొట్టేసి ఏ విదేశాలకో వెళ్లి సెటిల్ అయిపోతే బ్యాంకులు మాత్రం ఏం చేస్తాయి లెండి! ఎవరైనా ఏ లక్ష రూపాయలో లోన్ తీసుకుని నిజంగానే డబ్బు లేక వాయిదాలు కట్టలేకపోతే వాళ్ల మీద మాత్రం బ్యాంకులు తమ ప్రతాపం చూపిస్తాయి!!బ్యాంకుల మొండి బకాయిలకు ముఖ్య కారణం పరిశ్రమలు. ఇంతకుముందు నేను చెప్పినట్టు కొంతమంది బడా పారిశ్రామికవేత్తలు బ్యాంకుల నుంచి లోన్లు తీసుకుని తుర్రుమన్నారు. ఇక స్టీల్ కంపెనీలు నష్టాల్లో ఉండడంతో వారి నుంచి కూడా తిరిగి ఆ డబ్బు రావట్లేదు. వ్యవసాయ రంగం, సేవల రంగం కూడా బ్యాంకులను మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నాయి.దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలక నిర్ణయం తీసుకున్నాయి. గత అయిదున్నరేళ్లలో ఏకంగా రూ. 6.15 లక్షల కోట్ల మేర రుణాల్ని రైటాఫ్ చేశాయి. సాంకేతికంగా రద్దు చేశాయని చెప్పొచ్చు. ఈ మేరకు పార్లమెంటులో.. కేంద్ర మంత్రి పంకజ్ చౌధరి వెల్లడించారు. అయితే ఇది రుణమాఫీ కాదని.. బకాయిల వసూలు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.5 ఆర్థిక సంవత్సరాలు సహా ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ వరకు.. అంటే మొత్తంగా అయిదున్నర సంవత్సరాల్లో ప్రభుత్వ రంగ బ్యాంకులు లక్షల కోట్ల మేర రుణాల్ని సాంకేతికంగా రద్దు చేశాయి. అంటే లోన్ రైటాఫ్ చేశాయన్నమాట. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ఈ విషయాల్ని పార్లమెంటులో వెల్లడించారు. ఏకంగా రూ. 6,15,647 కోట్లు లేదా రూ. 6.15 లక్షల కోట్ల రుణాల్ని రైటాఫ్ చేసినట్లు తెలిపారు. రుణాల రైటాఫ్ రుణ మాఫీ కిందికి రాదని.. ఇది ఆర్థిక పరమైన ప్రక్రియ మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు.సాధారణంగా రైటాఫ్ అంటే.. ఆర్బీఐ మార్గదర్శకాలు, బ్యాంక్ బోర్డులు ఆమోదించిన విధానాల ప్రకారం.. నిరర్థక ఆస్తులుగా మారిన నాలుగేళ్లకు.. పూర్తి కేటాయింపులు చేసినటువంటి రుణాల్ని బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్ నుంచి తొలగించేందుకు ఇలా రైటాఫ్ చేస్తాయి. మరో సులభ భాషలో చెప్పాలంటే.. బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా.. బకాయి ఉన్న లోన్‌ను తిరిగి వసూలు చేయడం దాదాపు అసాధ్యం అని నిర్ధరించినప్పుడు.. ఆ లోన్ మొత్తాన్ని తమ అకౌంటింగ్ పుస్తకాల నుంచి అధికారికంగా తొలగిస్తుంది.లోన్ రైటాఫ్ అంటే సదరు రుణ గ్రహీతకు మాఫీ ఇచ్చినట్లు కాదు. ఇప్పటికీ సదరు రుణ గ్రహీత తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఉంటుంది. బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్‌ను క్లియర్‌గా ఉంచుకునేందుకు.. మొండి బకాయిల భారం తగ్గించుకునేందుకు ఈ చర్య చేపడతాయని చెప్పొచ్చు. రైటాఫ్ చేసినప్పటికీ.. రుణ గ్రహీత క్రెడిట్ స్కోరుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇది భవిష్యత్తులో వారికి లోన్లు అందకుండా అడ్డుకుంటుంది.ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి వెల్లడించారు. రైటాఫ్ చేసినప్పటికీ.. బ్యాంకులు రుణాల వసూలు ప్రక్రియ కొనసాగిస్తాయని.. ఇక్కడ రుణ వసూలు ట్రైబ్యునల్స్, నేషనల్ లా కంపెనీ ట్రైబ్యునల్ వంటి చట్టపర మార్గాల ద్వారా.. లోన్ రికవరీ ఏజెంట్ల ద్వారా ఆ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తాయని పంకజ్ చౌధరి పేర్కొన్నారు. ఇక గత ఐదు సంవత్సరాలలో చూస్తే.. రైటాఫ్ చేసిన రుణాల నుంచి ప్రభుత్వ రంగ బ్యాంకులు కేవలం రూ. 1.65 లక్షల కోట్లను మాత్రమే రికవరీ చేసుకోగలిగాయి.పెద్ద మొత్తంలో లోన్ రైటాఫ్ చేసినప్పటికీ.. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉందని.. ఇటీవలి కాలంలో మరింత మెరుగైందని కేంద్ర మంత్రి వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రభుత్వ బ్యాంకులకు.. ప్రభుత్వం ఎలాంటి మూలధన సాయం అందించలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆ బ్యాంకులు తమ మూధన అవసరాల్ని తీర్చుకునేందుకు మార్కెట్ సహా ఇతర వనరులపై ఆధారపడుతున్నాయన్నారు. ఈక్విటీ, బాండ్లను జారీ చేయడం ద్వారా ప్రభుత్వ బ్యాంకులు 2022-25 మధ్య కాలంలో రూ. 1.79 లక్షల కోట్లను సమీకరించినట్లు తెలిపారు. బ్యాంకింగ్ మోసాల్లో మోసగాళ్లు రూ. 3,588.22 కోట్లు కొల్లగొట్టగా.. రూ. 238 కోట్లు వసూలైనట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలో మొండి బకాయిలు 2.3 శాతం వరకు పెరిగే వీలున్నదని ప్రముఖ భారతీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తాజాగా అంచనా వేసింది. నిజానికి బ్యాంకుల ఎన్‌పీఏలు గత కొన్నేండ్లుగా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్రా అంచనా ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు. 2021 నుంచి 2025 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎన్‌పీఏలు 9.11 శాతం నుంచి 2.58 శాతానికి తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇవి మళ్లీ బాగానే పెరగవచ్చని ఇక్రా అంటున్నది.

# జనవరి 1 నుంచి మదనపల్లి జిల్లా...

తిరుపతి, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కొత్త జిల్లాల్లో పారిపాలన ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో కొత్తగా ఏర్పాటు చేసిన మదనపల్లె జిల్లాలో పరిపాలన షురూ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2026 జనవరి 1 నుంచి పరిపాలన ప్రారంభం కాబోతున్నట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ కార్యాలయాల ఎంపికపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.ఏపీలో పాలనా వికేంద్రీకరణ, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే లక్ష్యంతో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది కూటమి ప్రభుత్వం. కొత్త జిల్లాలకు సంబంధించి ఇటీవలే ప్రభుత్వం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే కొత్త జిల్లాల్లో పరిపాలన ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మదనపల్లె కేంద్రంగా కొత్తగా ఏర్పాటైన జిల్లాలో.. 2026 జనవరి 1 పరిపాలన ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది.కొత్త జిల్లాలో పారిపాలనకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నుంచి స్పష్టమైన సంకేతాలు అందినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు ఎంపిక చేయడంపై కలెక్టర్ నిషాంత్ కుమార్ దృష్టి సారించారు. ఇప్పటికే మదనపల్లెలో ఉన్న సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని.. నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంగా ఎంపిక చేయాలని భావిస్తున్నారు. ఇటీవల ప్రారంభించిన డీఎల్‌డీవో కార్యాలయంలో.. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఇక ఇతర విభాగాల కార్యాలయాల కోసం కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.మదనపల్లెలోని బీటీ కాలేజీలో కొన్ని విభాగాలను, జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యాలయాలకు తాత్కాలికంగా వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఇవి సరిపోకపోతే.. ప్రైవేటు భవనాలను అద్దెకు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. జిల్లా కేంద్రంలో పరిపాలనకు సంబంధించి దాదాపు 60 విభాగాలుంటాయి. వీటికి తాత్కాలిక కార్యాలయాలు అవసరం. అయితే అందులో 50 శాతం కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోనే ఏర్పాటు చేయొచ్చనే అభిప్రాయానికి వచ్చారు అధికారులు. మిగతా కార్యాలయాలను.. ప్రైవేటు భవనాల్లో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.మరికొన్ని రోజుల్లో కార్యాలయాలను ఎంపిక చేసి.. ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆఫీస్ ఏర్పాటుకు భవనం ఇంకా దొరకలేదని తెలుస్తోంది. జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలు కొత్త జిల్లాలోని బీటీ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించాలని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. కాగా, మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతో మదనపల్లె జిల్లా ఏర్పాటు అయింది. మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లు ఈ కొత్త జిల్లాలో ఉన్నాయి. కాగా, పుంగనూరు నియోజకవర్గంలో రొంపిచెర్ల మండలం మదనపల్లె జిల్లాలో ఉండనుంది. కానీ చిత్తూరు రెవెన్యూ డివిజన్ కిందికి వస్తోంది. గెజిట్ నోటిఫికేషన్‌లో కూడా ఇలాగే ఉంది. అందుకే ఆ మండలాన్ని పీలేరు రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలనే డిమాండ్ వినిపిస్తోంది.

# కర్నూలు చుట్టూ ఓఆర్ఆర్

కర్నూలు, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

ర్నూలు నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. భారీ వాహనాలు, బస్సులు నగరంలోకి రాకుండా బైపాస్ రోడ్డు మీదుగా మళ్లించేందుకు 17 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారు. దీనివల్ల కూడళ్ల వద్ద ఇబ్బందులు తగ్గి, ప్రయాణం సులభతరం



అవుతుందని అధికారులు ఆశిస్తున్నారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఈ కర్నూలు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అవసరమైన చోట్ల రింగ్ రోడ్డును ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు అధికారులు నివేదికలు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. కర్నూలులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. ముఖ్యంగా కూడళ్ల వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. భారీ వాహనాలు, బస్సులు నగరంలోకి ప్రవేశించకుండా మళ్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బస్సులు, భారీ వాహనాలు నగరంలోకి రాకుండా నేరుగా బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లేలా రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రణాళికతో కూడళ్ల వద్ద వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఇప్పటికే నగరపాలక సంస్థ, ఆర్అండ్‌బీ అధికారులు రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ పనులు పూర్తయితే, నగరంలో ట్రాఫిక్ సమస్యలు కొంతవరకు తగ్గుతాయని అధికారులు తెలిపారు.కర్నూలు నగరం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని.. అధికారులు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం, 200 అడుగుల వెడల్పుతో 17 కిలోమీటర్ల మేర ఈ రింగ్ రోడ్డును నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని నగరపాలక, ఆర్అండ్‌బీ అధికారులు ఇప్పటికే పరిశీలించారు. మూడు నెలల్లో డీపీఆర్ తయారు చేయాలని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదిత రింగ్ రోడ్డు నిర్మాణానికి గల ముఖ్య కారణం, నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని తగ్గించడం. భవిష్యత్తులో కర్నూలు నగరం మరింత అభివృద్ధి చెందుతుందని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని అధికారులు భావిస్తున్నారు.ఈ రింగ్ రోడ్డు వల్ల నగరంలోకి ప్రవేశించే వాహనాలు నేరుగా తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. దీనివల్ల నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ భారం తగ్గుతుంది. ప్రస్తుతం, రింగ్ రోడ్డు ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో ఎంత ట్రాఫిక్ ఉందో అధికారులు అంచనా వేయనున్నారు. ఈ అంచనా ఆధారంగానే రింగ్ రోడ్డు డిజైన్, ఇతర సాంకేతిక అంశాలు ఖరారు చేయబడతాయి. డీపీఆర్ తయారీ పూర్తయిన తర్వాత, ప్రభుత్వానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపనున్నారు. నిధులు మంజూరైతే, రింగ్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమవుతాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, కర్నూలు నగరం మరింత సుందరంగా, సులభంగా ప్రయాణించే వీలు కలుగుతుంది.ఈ కొత్త రింగ్ రోడ్డు కల్లూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గిస్తుంది. వాహనాలు పట్టణంలోకి రాకుండా బయటి నుంచే వెళ్లేలా ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. దీనివల్ల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. లక్ష్మీపురం బైపాస్ నుంచి కోడుమూరు రోడ్డులోని పెద్దపాడు వరకు 7.2 కిలోమీటర్ల మేర మొదటి దశ నిర్మాణం ఉంటుంది. ఆ తర్వాత, పెద్దపాడు సమీపంలోని కోడుమూరు రోడ్డు నుంచి హైదరాబాద్ రహదారి అయిన ఎన్‌హెచ్-44 వద్ద మునగాలపాడు రోడ్డు వరకు మరో 9.9 కిలోమీటర్ల మేర రింగ్ రోడ్డును అనుసంధానం చేస్తారు. ఈ రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల సూరత్ హైవేపై వెళ్లే వాహనాలు కల్లూరు పట్టణంలోకి రాకుండా, కోడుమూరు మార్గాన్ని ఉపయోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. ఇది పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, భవనాలు లేదా ప్రైవేటు భూములు కోల్పోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రింగ్ రోడ్డు నిర్మాణం ఎక్కువగా ప్రభుత్వ భూమిలోనే జరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే, ప్రజలకు ప్రయాణం చాలా సులభతరం అవుతుందని, సమయం ఆదా అవుతుందని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ పేర్కొన్నారు. ఇది పట్టణ అభివృద్ధికి కూడా దోహదపడుతుంది

# కిలారీ కిం... కర్తవ్యం..

గుంటూరు, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

కిలారి రోశయ్య జనసేనలో చేరాక కనిపించకుండా పోయారు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు కిలారి రోశయ్యకు 2019 ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ పొన్నూరు టిక్కెట్ ఇచ్చారు. అక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర పై కిలారి రోశయ్య గెలవడంతో ఉమ్మారెడ్డి లెగసీని అందిపుచ్చుకుంటారని భావించారు. 2024 ఎన్నికల వరకూ కిలారి రోశయ్య వైసీపీలోనే కొనసాగారు. ధూళిపాళ్ల నరేంద్ర కు వ్యతిరేకంగా అనేక విమర్శలు చేశారు. అయితే ఆయన 2014 ఎన్నికల తర్వాత తన రాజకీయ ప్రయాణం వైసీపీలో సాఫీగా సాగే అవకాశం లేదని భావించి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. జనసేన కండువా కప్పుకున్నారు. పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేనలో చేరారు.వ్యక్తిగత కారణాల వల్ల తాను పార్టీని వీడుతున్నట్లు నాడు జగన్ కు రాసిన లేఖలో కిలారు రోశయ్య పేర్కొన్నారు. వైసీపీ వీడి జనసేనలో చేరిన తర్వాత కిలారి రోశయ్య ఎక్కడా కనిపించడం లేదు. ఆయన పొన్నూరుకు వెళ్లినా పెద్దగా పట్టించుకునే వారు లేరు. అలాగే జనసేన స్థానిక నేతలు కూడా కిలారి రోశయ్యను దరిదాపుల్లోకి కూడా రానివ్వడం లేదు. అస్సలు పొన్నూరు జనసేన నేతలు కిలారి రోశయ్యను తమ నేతగా కూడా గుర్తించడం లేదు. కేవలం పొన్నూరు మాత్రమే కాదు.. గుంటూరు జిల్లాలోని ఏ నియోజకవర్గంలోనూ ఆయనకు జనసేన నేతగా గుర్తింపు ఇంత వరకూ దొరకలేదు. వైసీపీని వీడటానికి ప్రధాన కారణం తన మామ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా ఇవ్వలేదని ఆయన పార్టీనివదిలి వెళ్లారని అప్పట్లో ప్రచారం జరిగింది. జనసేనలో కిలారి రోశయ్య చేరి ఒకటిన్నర సంవత్సరం దాటుతున్నప్పటికీ జనసేనలోనూ ఆయనకు పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడిగానే ఆయనకు గుర్తింపు ఉంది. జనసేన పార్టీ కార్యక్రమాలకు కూడా ఆయన దూరంగా ఉంటున్నారు. అసలు కిలారి రోశయ్య జనసేనలో ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. ఎందుకంటే ఎక్కువగా హైదరాబాద్, గుంటూరుకు మాత్రమే కిలారి రోశయ్య పరిమితమయ్యారని తెలిసింది. అయితే అందుతున్న సమాచారం మేరకు ఆయన జనసేనలోనూ అంత సంతృప్తికరంగా లేరని అంటున్నారు. త్వరలోనే ఆయన జనసేనకు కూడా గుడ్ బై చెప్పి తిరిగి వైసీపీలో చేరతారన్న ప్రచారం మాత్రం జోరుగా జరుగుతుంది. కానీ వైసీపీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ ఇంకా లభించకపోవడంతో ప్రస్తుతానికి జనసేన నేతగానే ఆయన పూర్తి స్థాయి విశ్రాంతిలో ఉన్నారని చెబుతున్నారు.

# బియ్యంపై అదనపు సుంకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యంపై అదనపు సుంకాలు విధించేందుకు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి సంకేతాలు ఇచ్చారు. అమెరికన్ రైతులను కాపాడేందుకు గానూ భారత్, చైనా, థాయ్‌లాండ్‌ల నుంచి వస్తున్న చౌకైన డంపింగ్‌ను నియంత్రించడానికి టారిఫ్‌లు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10 నుంచి ఢిల్లీలో ఇరు దేశాల మధ్య కీలక వాణిజ్య ఒప్పంద చర్చలు జరగనున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరికలు చేయడం వాణిజ్య సంబంధాలలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మోసం చేస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులతో సమావేశంలో ట్రంప్ హామీ ఇచ్చారు. భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు జరగనున్న కొద్ది రోజుల ముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యంపై అదనపు సుంకాలు విధించాలనే యోచనలో ఉన్నట్లు ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. అమెరికా రైతులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం గురించి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పలు దేశాలు చౌక ధరలకే బియ్యాన్ని అమెరికా మార్కెట్‌లోకి 'డంప్' చేస్తున్నాయని రైతులు వాదిస్తున్నారు. ఈ చౌక దిగుమతులు అమెరికా ఉత్పత్తిదారులను, దేశీయ ధరలను దెబ్బతీస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల కోసం 12 బిలియన్ల డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రారంభించేందుకు వైట్‌హౌస్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ట్రంప్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "వారు (ఇతర దేశాలు) మోసం చేస్తున్నారు. మేము సుంకాల విధింపు మార్గాన్ని అనుసరించవచ్చు" అని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైస్‌మిల్ సీఈఓ మెరిల్ కెన్నెడీ మాట్లాడుతూ.. తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్‌లో డంప్ చేస్తున్న దేశాల్లో భారత్, థాయ్‌లాండ్, చైనా ప్రధానంగా ఉన్నాయని ఆరోపించారు. చైనా వస్తువులు ప్యూర్టోరికోలోకి కూడా వెళ్తున్నాయని.. దీనివల్ల దక్షిణాది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అధ్యక్షుడు విధించిన సుంకాలు బాగా పని చేస్తున్నాయని.. అయితే వాటిని రెట్టింపు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. వివిధ దేశాలపై విధించిన సుంకాలను పెంచాలా అని అడిగారు. దీనికి వారు అవునని చెప్పగా.. ట్రంప్ వెంటనే ఓ నిర్ణయానికి వచ్చేశారు. ముఖ్యంగా అమెరికా రైతుల ఉత్పత్తులను దెబ్బతీసేలా



ఉన్న దేశాల జాబితాను సమర్పించాలని వాణిజ్య కార్యదర్శి స్కాట్ బెసెంట్‌ను ఆదేశించారు. ఈ జాబితాలో భారత్, థాయ్‌లాండ్, చైనాలు ముందు ఉన్నాయని.. వీటిపై సత్వరం చర్యలు తీసుకుంటామని ట్రంప్ హామీ ఇచ్చారు

# మళ్లీ రాజకీయాల్లోకి జయప్రద...

విజయవాడ,డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

సినీనటి జయసుధ తిరిగి రాజకీయాల్లోకి వస్తారన్న ప్రచారం జరుగుతుంది. జయసుధ గత కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. కానీ జయసుధ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి వస్తారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. గతంలో సికింద్రాబాద్ శాసనసభ్యురాలిగా జయసుధ పనిచేశారు. నాడు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యురాలిగా ఉన్నారు. గతంలో కాంగ్రెస్ శాసనసభ్యురాలిగా ఐదేళ్ల పాటు కొనసాగారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి నియోజకవర్గానికి పెద్ద యెత్తున్ నిధులు తెచ్చుకున్నారు. అప్పట్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జయసుధకు కాంగ్రెస్ సీటు దక్కింది. ఎమ్మెల్యేగా కూడా గెలిచారు. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ లో కొనసాగిన జయసుధ తర్వాత ఏ పార్టీలోనూ చేరలేదు. కాంగ్రెస్, వైసీపీ, బీజేపీలో చేరిన జయసుధ ఇప్పుడు ఏ పార్టీలో చేరనున్నారన్నది మాత్రం తెలియరాలేదు.తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా టాలివుడ్ లో స్థిరపడ్డారు. అయితే ఆమె ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోవడంతో పాటు వైఎస్ మరణం తర్వాత జయసుధ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. అయితే కొంత కాలం క్రితం తెలంగాణకు చెందిన ఓ నిర్మాతతో కలిసి జయసుధ బీజేపీ నేత కిషన్‌రెడ్డిని కలిసినప్పుడు ఆమె బీజేపీ లో చేరతారని ప్రచారం జరిగింది. బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీలో చేరకి సికింద్రాబాద్ లేదా ముషీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిగా జయసుధ పోటీ చేసే అవకాశం ఉందని అప్పట్లో పెద్దయెత్తున ప్రచారం జరిగింది. కానీ అవేమీ కార్యరూపం దాల్చలేదు. తర్వాత వైసీపీలో చేరారు. కండువా కప్పుకున్నారు. తర్వాత ఆ పార్టీకి కూడా దూరంగానే ఉన్నారు. రాజకీయాలకు స్వస్తిచెప్పి సినిమాల్లో బిజీగా మారారు. కానీ తాజాగాఆమె తిరిగి రాజకీయాల్లోకి వస్తారని, అదీ ఏపీ నుంచి రాజకీయాల్లోకి వస్తారని చెబుతున్నారు.సహజనటి జయసుధ సొంత గ్రామం కృష్ణా జిల్లాలోనే



ఉంది. అందుకే జయసుధ ఏపీ రాజకీయాల పట్ల ఆసక్తి చూపుతున్నారంటున్నారు. కానీ జయసుధ మాత్రం తాను రాజకీయాల్లోకి వచ్చే విషయాన్ని కొట్టిపారేయడం లేదు. తనను రాజకీయాలలోకి ఎవరైనా ఆహ్వానిస్తే వస్తానని ఆమె తాజాగా మీడియాకు చెప్పడం విశేషం. తనకు కూడా రాజకీయాల పట్ల ఆసక్తి ఉందని, అయితే ఏ పార్టీలో చేరేదీ తాను చెప్పలేనని జయసుధ అన్నారు. రాజకీయాల్లోకి రావాలని కోరితే వస్తానని జయసుధ అనడంతో ఆమె ఏ పార్టీలో చేరతారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై విమర్శలు చేశారు. పవన్ కొబ్బరి తోటలు ఎండిపోవడానికి, తెలంగాణ దిష్టి వ్యాఖ్యలను తప్పుపట్టారు. అదే సమయంలో ఎక్కడా మతమార్పిడులు జరగడం లేదని చెప్పడంతో జయసుధ చూపు వైసీపీ వైపు ఉందా? లేక టీడీపీ లో చేరతారా? అన్నది మాత్రం సస్పెన్స్ గానే ఉంది.

# కూటమిని చీల్చేది ఎలా...

విజయవాడ, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

ఏపీలో రాజకీయం ఆసక్తిగా మారుతుంది. ముఖ్యంగా కూటమి పార్టీల మధ్య చక్కటి సమన్వయం కొనసాగుతోంది. ఇది ఎంత మాత్రం రుచించడం లేదు జగన్మోహన్ రెడ్డిని అభిమానించే వారికి. ఆయన మంచి కోరే వారు చాలామంది తటస్తులుగా ఉన్నారు. వారు సైతం కూటమిగా ఉంటే జగన్మోహన్ రెడ్డికి లాభం లేదని తేల్చేస్తున్నారు. అందుకే కూటమి పార్టీలు విడిపోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. సాక్షి మీడియాతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ సోషల్ మీడియా సైనికుల వలే పని చేస్తున్నారు కూటమి పార్టీల మధ్య గొడవల కోసం. జన సైనికులపై సానుభూతి చూపుతూ టిడిపి పై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు జనసేన ముసుగులో. కానీ కూటమిలో కింది స్థాయి శ్రేణులు ఏవేవో విభేదాలు చూపుతున్నాయి తప్ప.. నాయకత్వంలో నిర్ణయంలో ఎంత మాత్రం మార్పు లేదు. మరో 15 సంవత్సరాలు పాటు కూటమి కొనసాగుతుందని పవన్ కళ్యాణ్ ఇదివరకే చాలాసార్లు చెప్పారు. ఇప్పుడు చంద్రబాబుతో పాటు లోకేష్ అదే మాట చెబుతుండడంతో జగన్ సన్నిహితులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

తాజాగా పవన్ కళ్యాణ్ తమిళనాడు వెళ్లి కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికలకు ముందు ఎన్నో రకాల సమస్యల నడుమ ధర్మం వైపు నిలబడ్డానని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా నిర్ణయం కీలకంగా మారిన విషయాన్ని చెప్పుకొచ్చారు. ఇప్పుడే కాదు అన్నివేళలా పవన్ కళ్యాణ్ అదే విషయాన్ని చెబుతున్నారు. కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగుతుందని తేల్చి చెప్పారు. కూటమిలో నాయకత్వం విషయంలో పక్కన పెడితే.. ఎవరు నాయకత్వం వహిస్తారన్న ప్రశ్న తలెత్తకుండా.. మేము గొప్ప మీరు గొప్ప అన్న తేడా లేకుండా దాదాపు ఏడాదిన్నర పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్లారు. తమ మధ్య పొత్తు విచ్ఛిన్నం కాదు అని సంకేతాలు పంపగలరు.

తమ మధ్య విభేదాలు వచ్చే అవకాశం లేదని.. క్షేత్రస్థాయిలో కిందిస్థాయిలో పార్టీ నేతల మధ్య విభేదాలు వచ్చిన పట్టించుకోమని సంకేతాలు పంపుతున్నారు మూడు పార్టీల నాయకులు.అయితే ఎట్టి పరిస్థితుల్లో మూడు పార్టీల మధ్య పొత్తు చెదరదని వైసీపీ సన్నిహితులకు అర్థమయింది. తటస్తుల రూపంలో చాలామంది జగన్మోహన్ రెడ్డి సన్నిహితులు బయట ఉన్నారు. వారంతా కూటమి మధ్య విరుగుడు రావాలని బలంగా కోరుకుంటూ వస్తున్నారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో విడిపోమని కూటమి కీలక నేతల నుంచి సంకేతాలు వస్తుండడంతో వారికి మింగుడు పడటం లేదు.

మొన్నటి వరకు చంద్రబాబును వ్యతిరేకించి పవన్ కళ్యాణ్ ను అందలం ఎక్కించే విశ్లేషకులు ఉన్నారు. సలహాల రూపంలో పవన్ కళ్యాణ్ కు నూరి పోస్తే ఏదో విధంగా ఆయన బయటకు వస్తాడని భావించారు. కానీ వారి ప్రయత్నాలు ఏవి వర్కౌట్ కావడం లేదు. ఎంతసేపు దిగువ స్థాయిలో చేస్తున్నా ఆ ప్రభావం కూటమిపై పడడం లేదు. అందుకే జగన్మోహన్ రెడ్డికి వారు నేరుగా హితబోధ చేస్తున్నారు. కూటమి మధ్య విభేదాలపై దృష్టి పెట్టకుండా సొంతంగా ఎదిగే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అయినా సరే అది చాలా కష్టమైన పని అని కూడా వారు తేల్చి చెబుతుండడం విశేషం.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు

## –ముగ్గురు సర్పంచ్, ఇద్దరు వార్డు అభ్యర్థులపై కేసు నమోదు
## –కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వ్యక్తులు, పార్టీల ప్రతినిధులపై చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయాలని అధికారులకు, కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రలోభాలు, బెదిరింపులు, హింసాత్మక చర్యలకు పాల్పడే వారిపై ఏమాత్రం ఉపేక్షించకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా చూడాలని సీపీ అధికారులను ఆదేశించారు.

కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడిన పలువురిపై ఆయా పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నామని సీపీ తెలిపారు

చర్చిలో ప్రచారం సర్పంచ్ అభ్యర్థి ప్రచారం

చర్చలో సర్పంచ్ అభ్యర్థి

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ మతపరమైన ప్రదేశంలో ప్రచారం నిర్వహించినందుకు, ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థిపై కేసు నమోదైంది. గంగాధర తహసీల్దార్, ఎంసీసీ నోడల్ ఆఫీసర్ అంబాటి రజిత ఫిర్యాదు మేరకు 7వ తేదీ కేసు నమోదు చేశారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోటీ చేస్తున్న అభ్యర్థి చిరుత మంగ భర్త రమేష్ చర్చిలో సమావేశం నిర్వహించి, తన గుర్తు 'ఉంగరం' చూపిస్తూ ఓట్లు అభ్యర్థించడం ద్వారా ఆరాధనా స్థలాల వద్ద ప్రచారం చేయరాదనే నియమాన్ని ఉల్లంఘించినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. నిందితురాలిపై తదుపరి చర్యల నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల కరపత్రంలో పేరు దుర్వినియోగం, వార్డు అభ్యర్థిపై కేసు

ఎన్నికల ప్రచారం కోసం ముద్రించిన కరపత్రంలో, ఒక వ్యక్తి అనుమతి లేకుండా అతని పేరును 'ప్రచురణ కర్త' గా ముద్రించినందుకు గాను ఒక వార్డు అభ్యర్థిపై కేసు నమోదైంది.

రామడుగు మండలంలో అదే గ్రామానికి చెందిన పూరెళ్ల మధుకర్ ఫిర్యాదు మేరకు 6వ తేదీ కేసు నమోదు చేశారు.

8వ వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న అభ్యర్థి సైళ్ల బీరయ్య 40 సం..తన ఎన్నికల కరపత్రాల్లో ఫిర్యాదుదారు అనుమతి లేకుండా అతని పేరును ప్రచురించి, వాటిని గ్రామంలో పంపిణీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భారీగా అక్రమ మద్యం పట్టివేత, సర్పంచ్ అభ్యర్థి భర్త సహా ఇద్దరి? పై కేసు నమోదులి

స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తరలిస్తున్న భారీ అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

చొప్పదండి మండలంలోని అర్నకొండ గ్రామం శివారులో 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తమ్మిడి కనకరాజు A-1, గోల్కొండ మధుకర్ A-2, మోటార్ సైకిల్‌పై తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు.పట్టుబడిన కనకరాజు భార్య అర్నకొండ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఎన్నికల్లో గెలవడం కోసం ఓటర్లకు పంపిణీ చేయడానికి ఈ మద్యాన్ని తరలిస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.వారి వద్ద నుంచి 49,920 రూపాయల విలువ చేసే రాయల్ స్టాగ్, ఎం.సి. విస్కీ, ఇంపీరియల్ బ్లూ బ్రాండ్‌లకు చెందిన మొత్తం 43.560 వేల లీటర్ల మద్యాన్ని, మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ బ్యాలెట్ పత్రాల పంపిణీ, సర్పంచ్ అభ్యర్థితో సహా నలుగురిపై కేసు

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ నకిలీ నమూనా బ్యాలెట్ పత్రాలను ముద్రించి పంపిణీ చేసినందుకు, సర్పంచ్ అభ్యర్థితో సహా నలుగురిపై కేసు నమోదైంది. మానకొండూరు మండలం, చెంజర్ల గ్రామంలో ఈ ఘటన వెలుగు చూసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు 8వ తేదీ న కేసు నమోదు చేశారు.

కత్తెర గుర్తుకు పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి గడ్డి రేణుక A-1, గడ్డి గణేష్ A--2, ఆదిత్య A--3తో పాటు కరీంనగర్‌లోని లక్ష్మి సాయి ప్రింటర్స్ యజమాని A--4 నకిలీ బ్యాలెట్ పత్రాలను ముద్రించారు.

ఉద్దేశపూర్వకంగా ఫుట్‌బాల్ గుర్తు అభ్యర్థి గోల్లేన కనుకవ్వ సీరియల్ నంబర్‌ను తప్పుగా ముద్రించి, NOTA స్థానంలో సరైన సీరియల్ నంబర్‌ను ఉంచడం ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు.

# 10 న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రత్యేక డ్రైవ్: సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ డి.శ్రీహరి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 9:

ఈ నెల 10 న సంగారెడ్డి డివిజన్ పరిధిలో తపాలా జీవిత బీమా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ డి. శ్రీహరి తెలిపారు.



అర్హులైన ప్రతి ఒక్కరూ పోస్టల్ లో బీమా తీసుకొని ధీమాగా జీవించాలని సూచించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తపాలా జీవిత బీమా తప్పనిసరిగా కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు. ఈ మేరకు సంగారెడ్డి డివిజన్ పరిధిలోని అన్ని తపాలా కార్యాలయాల్లో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ దే ప్రత్యేక డ్రైవ్ ఈ నెల 10 న నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలుసద్వినియోగపరుచుకోవాలని ఎస్పీ కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పోస్టల్ లో బీమా పథకాలు ఉ న్నాయని ఎస్పీ చెప్పారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ అందిస్తున్న మంచి బీమా పాలసీలు ఉన్నాయని పేర్కొన్నారు. 19 నుండి 45 సంవత్సరాల గల వారు తపాలా బీమా పాలసీలు పొందవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు సమీపంలోని పోస్ట్ ఆఫీస్ ను సంప్రదించాలన్నారు.

# అభివృద్ధికి కాంగ్రెస్, బిఆర్ఎస్ లు వ్యతిరేకం

## –బిఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక
## –బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని , ఆ రెండు పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేస్తే గ్రామ అభివృద్ధిని వ్యతిరేకించినట్లేనని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి హుజురాబాద్ రూరల్ మండలం అధ్యక్షులు రాముల కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు, సిర్సపల్లి గ్రామ వాస్తవ్యులు తూముల వెంకట్ రావు మంగళవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకట్రావుకు కాషాయ కండువా కప్పి , పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడాతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయడం దండగన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడు లేకుండా గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తుందన్నారు. బిఆర్ఎస్ కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి కోసం ఎన్నికల్లో అభ్యర్థులను పోటీ చేయిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిందని , ఆ పార్టీ మునిగిపోయే నావ లాంటిదన్నారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అడ్డగోలు హామీలిచ్చి ప్రజలందరినీ దారుణంగా మోసం చేసిందన్నారు. ప్రధానంగా వంద రోజుల్లో ఆరూ గ్యారంటీలని , ఏ ఒక్క గ్యారెంటీను కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. రెండేళు ్లగా గ్రామపంచాయతీ లకు ఎన్నికలు నిర్వహించకుండా ,



గ్రామాలకు ఒక్క రూపాయి ఇవ్వకుండా నేడు కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లకు వెళ్ళింది తప్ప, గ్రామాల మీద ప్రేమతో కాదనే విషయాన్ని ప్రజలందరూ గ్రహించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రెండేళ్లుగా కాంగ్రెస్ చేస్తున్న మోసానికి జరగబోయే ఎన్నికల్లో గ్రామీణ ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. బిజెపి లో చేరిన తూముల వెంకట్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమం , అభివృద్ధి తనను పార్టీ వైపు ఆకర్షితుడిని చేశాయని,పార్టీలో జాయిన్ కావడం జరిగిందన్నారు.సిర్సపల్లి గ్రామంలో పార్టీ బలోపేతం కోసం పాటుపడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పారిపెల్లి కొండాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇనకొండ తిరుపతి రెడ్డి, బీజేవైయం రాష్ట్ర నాయకులు సింగిరాల రామరాజు, సిర్సపల్లి బూత్ అద్యక్షులు ఎడవెల్లి మల్లా రెడ్డిపంచాయతీ ఎలక్షన్ మండల ఇంచార్జీ అల్లి శివ చంద్ర గిరి, మండల నాయకులు రావుల పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

మమ్మల్ని Follow us on @SCRailwayindia అనుసరించండి. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడగలరు.

PUB/1576

**No:C/E-Auction Catalogue/SC/2025-26, Date : 08-12-2025**

భారత యూనియన్ అధ్యక్షుడి తరపున, దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వాణిజ్య సంపాదన మరియు NFR కాంట్రాక్టుల కోసం ఇ-వేలాన్ని ఆహ్వానిస్తున్నారు. దీని ప్రకారం SC విభాగం ఈ క్రింది వర్గాల కోసం ఇ-వేలాన్ని ప్రాసెస్ చేసింది. ఇవి https://www.ireps.gove.in/ వెబ్‌సైట్‌లో తెలియజేయబడ్డాయి.

వరుస సంఖ్య: 1. కేటగిరి : MISC-STATIC, కేటలాగ్ సంఖ్య : బ్యాటరీ మార్పిడి వేలం ప్రారంభ తేదీ మరియు సమయం : 12.12.2025, 14.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : BMT, HFZ, BRBD, CDNR, SJVP, NLRD, FNB, JET, NCHS వేలం వివరాలు : బెల్లంపల్లి, కాజీపేట మరియు చర్లపల్లి రైల్వేస్టేషన్లలో బహుళ ప్రయోజన స్టాళ్ల కోసం వ్యక్తిగత ఒప్పందాలు.

వరుస సంఖ్య: 2. కేటగిరి : MPS, కేటలాగ్ సంఖ్య : SC-MPS - బహుళ వేలం ప్రారంభ తేదీ మరియు సమయం : 13.12.2025, 12.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : BPA, KZJ, CHZ వేలం వివరాలు : బేగంపేట, హాఫీజ్‌పేట, బోరబండ, చందానగర్, సంజీవయ్యపార్క్, నెక్లెస్‌రోడ్, ఫతేనగర్, జేమ్స్‌స్ట్రీట్ మరియు నేచురల్ క్యూర్ హాస్పిటల్ రైల్వే స్టేషన్లలో బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్ల కోసం వ్యక్తిగత ఒప్పందాలు.

వరుస సంఖ్య: 3. కేటగిరి : కేటలాగ్ సంఖ్య : SC-PARK-2511-03 బహుళ వేలం ప్రారంభ తేదీ మరియు సమయం : 15.12.2025, 11.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : CHZ, GT, BG వేలం వివరాలు : 1) చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ స్థలం (యాక్సెస్ కంట్రోల్డ్) - కొత్త టెర్మినల్ వైపు, 2) ఘట్‌కేసర్ మరియు భువనగిరి రైల్వే స్టేషన్లలో వ్యక్తిగత పార్కింగ్ కోసం ఒప్పందాలు.

వరుస సంఖ్య: 4. కేటగిరి: చెల్లింపు మరియు ఉపయోగం కేటలాగ్ సంఖ్య:PnU-SC-Toi-25-7 వేలం ప్రారంభ తేదీ మరియు సమయం: 16.12.2025, 14.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : BPA, UDGR వేలం వివరాలు : బెల్లంపల్లి మరియు ఉద్గిర్ రైల్వే స్టేషన్లలో వ్యక్తిగత చెల్లింపు మరియు వినియోగ టాయిలెట్ల కోసం ఒప్పందాలు.

వరుస సంఖ్య: 5. కేటగిరి: క్యాటరింగ్ క్యాటలాగ్ సంఖ్య: SC-CATG-19-2025 వేలం ప్రారంభ తేదీ మరియు సమయం: 18.12.2025, 14.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : DKJ, SEM, CT, CHZ, JMKT వేలం వివరాలు : డోర్నకల్ జంక్షన్, సేడం, చిత్తాపూర్, చర్లపల్లి మరియు జమ్మికుంట స్టేషన్లలో క్యాటరింగ్ స్టాల్స్ కోసం వ్యక్తిగత ఒప్పందాలు.

వరుస సంఖ్య: 6. కేటగిరి: పార్కింగ్ కేటలాగ్ సంఖ్య: SC-Park Hire Cab వేలం ప్రారంభ తేదీ మరియు సమయం: 19.12.2025, 12.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : BTNR, RDM, HTCY వేలం వివరాలు: 1) భరత్‌నగర్ మరియు రామగుండం స్టేషన్లలో వ్యక్తిగత పార్కింగ్ ఒప్పందాలు. 2) భరత్‌నగర్ మరియు హైటెక్‌సిటీ స్టేషన్లలో రేడియోట్యాక్సీ కోసం ఒప్పందాలు.

వరుస సంఖ్య: 7. కేటగిరి: చెల్లింపు మరియు ఉపయోగం కేటలాగ్ సంఖ్య: ACWH-RDM-12-25 వేలం ప్రారంభ తేదీ మరియు సమయం:19.12.2025,13.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : DM వేలం వివరాలు : రామగుండం స్టేషన్‌లో ప్రీ-పెయిడ్ ఏసి వెయిటింగ్ హాల్ నిర్వహణ కోసం ఒప్పందం.

వరుస సంఖ్య:8. కేటగిరి: ప్రకటనల కేటలాగ్ సంఖ్య: ADVT-MOB-12-25 వేలం ప్రారంభ తేదీ మరియు సమయం: 19.12.2025, 14.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : 12723/24, 12791/92, 12704/03, 12721, 12723/24, WL, MABD, హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రదేశాలు SC, RDM, SKZR, JMKT, BPA . వేలం వివరాలు : 1) రైలు నంబరు 12723/24 (తెలంగాణ ఎక్స్‌ప్రెస్ HYB-NDLS), 12791/92 (దానాపూర్ ఎక్స్‌ప్రెస్ SC-DNR), 12704/03 (ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ SC-HWH) ప్రయాణీకులకు ఇన్ఫోటైన్‌మెంట్ బుక్‌లెట్ పంపిణీ కోసం ఒప్పందం. 2) రైలు నెంబరు 12791/92 సికింద్రాబాద్-దానాపూర్ ఎక్స్‌ప్రెస్ (పూర్తిముఖం)లో వినైల్ చుట్టే ప్రకటన కోసం ఒప్పందం. 3) రైలు నెం. 12721 హైదరాబాద్-హజ్రత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ (ఫుల్‌ఫేస్)లో వినైల్ చుట్టే ప్రకటన కోసం ఒప్పందం. 4) రైలు నెం.12723/24 తెలంగాణ ఎక్స్‌ప్రెస్ (3 రేక్‌లు) కోసం రైలు బాహ్యాభాగం (ఫుల్‌ఫేస్) వినైల్ చుట్టే ఒప్పందం. 5) వరంగల్ స్టేషన్ సమీపంలోని ఆర్‌యుబి లలో అవుట్ ఆఫ్ హోమ్ స్టాటిక్/డిజిటల్ హోర్డింగ్ ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం ఒప్పందం. 6) మహబూబాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని అవుట్ ఆఫ్ హోమ్ (OOH)(స్టాటిక్ హోర్డింగ్ డిజిటల్ ఎల్ఇడి ఓర్డులు, వాల్ పెయింటింగ్ మొదలైనవి) ద్వారా వాణిజ్య ప్రకటనల కోంస ఒప్పందం. 7.1 ఎల్‌సి గేట్ ప్రకటన ఒప్పందాలు, రైల్వే గేట్ నెం.6 ఆల్వాల్ 2. ఎల్‌సి నెం.10 కి.మీ 16/57-56 మల్కాజ్‌గిరి, 3. ఈ-కాకతీయ నగర్ రోడ్ ఎల్‌సి నెం. 9ఇ కి.మీ. 15/24 సమీపంలోని ఎల్‌సి గేట్, 4. ఎల్‌సి గేట్ నెం. నేరేడ్‌మెట్ రైల్వే స్టేషన్ సమీపంలో 8ఇ, సర్క్యులేటింగ్ ఏరియాతో సహా (బయట భవనం/ప్లాట్‌ఫారమ్), 5. వివేకానందపురు-సిడిఎం రోడ్ సమీపంలోని ఎల్‌సి గేట్, అమ్ముగూడ ఎల్‌సి నెం. 7కి.మీ. 13/11-12 దగ్గర, 6. సుచిత్ర క్రాస్ రోడ్ హోర్డింగ్‌లు, 7. ఎల్‌సి నెం. 29ఎ., 8. సికింద్రాబాద్ స్టేషన్‌లో డిజిటల్ ప్రకటనతో మొబైల్ ఛార్జింగ్ కియోస్క్ ఇన్‌స్టలేషన్ ఆపరేషన్ మరియు నిర్వహణ, 9. రామగుండం, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్ మరియు జమ్మికుంట రైల్వే స్టేషన్ లోపల స్టాటిక్ బోర్డుల ద్వారా వాణిజ్య ప్రకటన కోసం ఒప్పందం.

వరుస సంఖ్య: 9. కేటగిరి: క్యాటరింగ్ కేటలాగ్ సంఖ్య: SC-CATG-20-2025 వేలం ప్రారంభ తేదీ మరియు సమయం:19.12.2025,14.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : CHZ, వేలం వివరాలు : చర్లపల్లి రైల్వే స్టేషన్‌లోని క్లస్టర్ 5 లో 8 వాటర్ వెండింగ్ యంత్రాల సంస్థాపన మరియు నిర్వహణ కోసం ఒప్పందం.

వరుస సంఖ్య: 10. కేటగిరి: MISC-STATIC కేటలాగ్ సంఖ్య: ప్రీమియం -EV-BS-1 వేలం ప్రారంభ తేదీ మరియు సమయం:22.12.2025,14.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : BMT, CHZ, WL వేలం వివరాలు : 1) బేగంపేట రైల్వే స్టేషన్‌లో ఎలక్ట్రికల్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ కోసం ఒప్పందం. 2) చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్ యొక్క సంస్థాపన మరియు నిర్వహణ కోసం ఒప్పందం. 3) బేగంపేట మరియు వరంగల్ రైల్వే స్టేషన్‌లలో ప్రీమియం స్టోర్‌ల ఏర్పాటు మరియు నిర్వహణ కోసం వ్యక్తిగత ఒప్పందాలు.

వరుస సంఖ్య: 11. కేటగిరి: ప్రకటనల కేటలాగ్ సంఖ్య: ప్రీమియం -CHZ- వేలం ప్రారంభ తేదీ మరియు సమయం:23.12.2025,14.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : CHZ వేలం వివరాలు : 1) చర్లపల్లి రైల్వే స్టేషన్ లోపల స్టాటిక్ బోర్డుల ద్వారా వాణిజ్య ప్రకటనల ప్రదర్శన కోసం ఒప్పందం.

వరుస సంఖ్య: 12. కేటగిరి: MISC-STATIC కేటలాగ్ సంఖ్య: హెల్త్ కియోస్క్‌ల-1-3. వేలం ప్రారంభ తేదీ మరియు సమయం:24.12.2025,14.00 సంబంధిత స్టేషన్(లు)/రైళ్లు : CHZ, LPI, BMT వేలం వివరాలు : చర్లపల్లి, లింగంపల్లి మరియు బేగంపేట రైల్వే స్టేషన్‌లో హెల్త్ కియోస్క్ సంస్థాపన, నిర్వహణ కోసం వ్యక్తిగత ఒప్పందం.

ఆసక్తి గల పార్టీలు మరియు కాంట్రాక్టర్లు దీనిని గమనించి, ఇ-వేలం నోటీసు గురించి వివరణాత్మక సమాచారం కోసం పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

విచారణలు / వివరాల కోసం దయచేసి దిగువ సంతకందారుని కార్యాలయంలో సంప్రదించండి.

A 1994 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

## మంగళవారం కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆర్ అండ్ బి అధికారులు



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) డిసెంబర్ 09: కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు ఆవిష్కరించారు.

12 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠంతో కలిపి మొత్తం 18 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వప్న హాస్పిటల్ లో క్లిష్టమైన హై-రిస్క్ మెదడు మరియు వెన్నుముఖ కేసులకు విజయవంతమైన శస్త్రచికిత్సలు..

## స్వప్న సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్‌లో మూడు అద్భుతాలు!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 9 (భారత శక్తి):నిర్మల్ పట్టణంలోని స్వప్న సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ , క్లిష్టమైన వైద్య సవాళ్లను ఎదుర్కొని మరో మూడు కేసుల్లో అద్భుతమైన విజయాన్ని సాధించిందని నాలం శశికాంత్ (జనరల్ సర్జన్), విలేకరులతో మాట్లాడుతూ. నిస్సహాయ స్థితిలో వచ్చిన ముగ్గురు రోగులకు ఉన్నత స్థాయి శస్త్రచికిత్సలు చేసి, వారికి పూర్తి ఆరోగ్యాన్ని అందించింది.

హై-రిస్క్ వృద్ధురాలికి 90 నిమిషాల్లో వెన్నెముక సర్జరీ

అదిలాబాద్‌కు చెందిన అన్వరి బేగం అనే మహిళ ప్రమాదవశాత్తు కుడి భుజం మరియు కుడి తుంటి భాగంలో ఫ్రాక్చర్‌తో పాటు మరి లో వెన్నెముకలోని కొంత భాగం విరిగినట్లుగా గుర్తించారు. అయితే, ఆమెకు ఉన్న అధిక రక్తపోటు (హై బీపీ), అధిక చక్కెర (హై షుగర్), మరియు గుండె సంబంధిత సమస్యల కారణంగా ఆదిలాబాద్‌లో కానీ, మహారాష్ట్రలోని యావత్మాల్‌లో కానీ ఎటువంటి శస్త్రచికిత్స అందించలేకపోయారు. వారు నిర్మల్ పట్టణంలోని స్వప్న సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ వైద్యులను సంప్రదించగా, డాక్టర్ నాలం శశికాంత్ (జనరల్ సర్జన్), డాక్టర్ సచిన్ బాబు బీరధర్ (నరాలు మరియు వెన్నుపూస వైద్యులు), డాక్టర్ రాహుల్ (జనరల్ మెడిసిన్), మరియు డాక్టర్ నిఖిల్ (మత్తు వైద్యులు) బృందం ఆమె అధిక షుగర్, బీపీని నియంత్రించి, కేవలం 90 నిమిషాలలో ఆరు స్క్రూలను ఉపయోగించి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.



మాట కోల్పోయిన యువకుడికి మెదడు సర్జరీ

25 సంవత్సరాలు గల రాకేష్ అనే వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయం అయి, వేరే హాస్పిటల్ లో చికిత్స అందించినా ఉపయోగం లేకపోవడమే కాకుండా, మాటను కూడా కోల్పోయాడు. ఇతనిని స్వప్న హాస్పిటల్‌కు తీసుకురాగా, ఇక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మెదడులో తీవ్రమైన రక్తస్రావం (బ్లీడింగ్) అవుతున్నట్లు గుర్తించి వెంటనే శాస్త్ర చికిత్స నిర్వహించారు. స్వప్న హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శశికాంత్ నాలం (జనరల్ సర్జన్), డాక్టర్ సచిన్ బీదర్ (నరాలు మరియు వెన్నుపూస వైద్యులు), డాక్టర్ నిఖిల్ (మత్తు వైద్యులు) బృందం చేసిన శస్త్రచికిత్స అనంతరం రాకేష్ కోలుకొని, మాట తిరిగి రావడం జరిగింది. ఆరు రోజుల్లోనే అతడిని ఇంటికి పంపించడం జరిగింది.

కాంప్లెక్స్ బ్రెయిన్ ట్యూమర్ విజయవంతమైన తొలగింపు

బోథ్ మండల్, కిష్టాపూర్ గ్రామానికి చెందిన ప్రతాప్ సింగ్ అనే వ్యక్తికి వాంతులు, ఫిట్స్, నోరు తూందర పోవడం, తలనొప్పి ఉండడం వలన ఎం ఆర్ ఐ స్కాన్ చేయగా మెదడులో ట్యూమర్ (గడ్డ) తయారైందని రిపోర్ట్‌లో వచ్చింది. ఇటువంటి మెదడు సర్జరీలను మైక్రోస్కోప్ సహాయంతో హైదరాబాద్ వంటి మహానగరాలలోనే చేయగలిగినా, పేషెంట్ బంధువులు స్వప్న సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ వైద్యులపై నమ్మకంతో సర్జరీకి ఒప్పుకున్నారు. దీంతో వైద్యులు రిస్క్ తీసుకొని ఆపరేషన్ చేసి, కంప్లీట్ బ్రెయిన్ ట్యూమర్‌ను విజయవంతంగా తొలగించారు. పేషెంట్ ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యాడు. ఈ మూడు క్లిష్టమైన కేసులను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా, నిర్మల్ పట్టణంలోని స్వప్న సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు మరోసారి నిరూపించిందన్నారు.

# పోరాట వీరుల చరిత్రను మరిస్తే ఏ ప్రభుత్వమైనా కాలగర్భంలో కలుస్తుంది

## బి.ఎన్ స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేసే వరకు పోరాటాలు ఆగవు

### ఎంసిపిఐ(యు) రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన- పలువురు వక్తలు



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి) డిసెంబర్ 9:

పోరాట వీరుల చరిత్రను మరిస్తే ఏ ప్రభుత్వం అయినా కాలగర్భంలో కలుస్తుంది అని ఇదివరకు ఆ సందర్భాలు ఉన్నాయని ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పద్మశాలి భవన్ లో ఎంసిపిఐ(యు) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ వరికుప్పల వెంకన్న అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ పార్లమెంట్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి చరిత్రను భావితరాలకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ రెండవ దశకు బి.ఎన్ పేరు పెట్టాలని, సూర్యాపేట జిల్లా కు బి.యన్ పేరు పెట్టాలని, హైదరాబాద్ బిఎన్ విగ్రహం పెట్టాలని, బి.ఎన్ పేరుతో 5 ఎకరాలలో స్మృతి వనం ఏర్పాటు చేయాలని చరిత్ర పాఠ్యాంశాలలో బి.ఎన్ చరిత్రను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జరిపిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మనం సుధాకర్ మాట్లాడుతూ నాడు నిజాం పాలనలో వెట్టి చాకిరి నిర్మూలనకు జరిగిన మహోత్తర పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆయుధం చేతపట్టి పోరాటం చేసి వెట్టిచాకిరి నిర్మూలనతో పాటు దున్నేవానికి భూమి పంచి గ్రామ స్వరాజ్యాల పాలనకు దారులు వేశారని వాయిదా పోరాట చరిత్ర బి ఎన్ చరిత్ర ఒకటేనని కొనియాడారు. ఆయన ను ఈ పోరాటాల గడ్డమీద రించకుండా ఏ చరిత్ర లేదని అన్నారు. అలాంటి చరిత్ర గలిగిన గొప్ప ప్రజా యోధున్ని నాటి నుండి పాలకవర్గాలు విస్మరిస్తూ వస్తున్నాయని ఆరోపించారు. గత బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బి ఎన్ గారి గురించి వారి చరిత్ర గురించి చేసింది లేక ఈనాడు తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబడిందని అన్నారు. అలాగే ఈ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో బిఎన్ గడ్డమీద బి ఎన్ చరిత్రను కనుమరుగు చేసే దిశగా ఎస్ఆర్ఎస్పీకి బీఎన్ పేరు పెట్టకుండా దామోదర్ రెడ్డి పేరు పెట్టడం కాంగ్రెస్ పార్టీ కుట్రబుద్ధితమైన విధానమేనని ఆరోపించారు. చరిత్రలో ప్రజల మదిలో బి ఎన్ ఉంటే చట్టబద్ధంగా లేకుండా చేయడమే ఈ ప్రభుత్వాల విధానాలని ఆరోపించారు. ఎస్సారెస్పీ రెండవ దశకు బి.ఎన్ పేరు పెట్టాలని ట్యాంక్ బండ్ పై విగ్రహం పెట్టాలని అనేక డిమాండ్లను ప్రభుత్వం ముందు పెడితే నిమ్మకు నీరు పట్టినట్లు వ్యవహరిస్తుందని, చరిత్రను కనుమరుగు చేసే దిశగా ప్రభుత్వం వివరిస్తుందని అన్నారు. ఇదే జరిగితే ప్రజలు విస్మరిస్తే ప్రభుత్వం యొక్క చరిత్ర కనుమరుగవుతుంది అని అన్నారు ఇప్పటికైనా ప్రజలు మేధావులు రాజకీయ పక్షాలు శ్రేయోభిలాషుల మైండ్ మేరకు ప్రభుత్వం బి ఎన్ స్మార్త స్మృతి చిహ్నాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డిమాట్లాడుతూ నాడు దొరల పాల నలో విముక్తి కోసం తుపాకీ పట్టింది బి ఎన్ ఎ అని ఆ తరువాత ప్రజల హక్కుల కోసం చట్టసభలలో మైక్ పట్టింది బి ఎన్ ఎ అని గుర్తు చేశారు. ప్రభుత్వాలకు అన్ని తెలిసి కూడా కమ్యూనిస్టు యోధుల పట్ల నిర్లక్ష్యం వాయించడం తగదని అన్నారు. ఈ పోరాటం మట్టి వాసన యావత్తు ప్రపంచ ఉద్యమాలను ఆకర్షించిందని దాని చరిత్రలో బి ఎన్ ఉన్నారని ఆయన లేని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర లేదని ఆయన విస్మరిస్తే ప్రజల చరిత్రను విస్మరించినట్లు అవుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా బీ ఎన్ చరిత్రను బావి తరాలకు భావితరాలకు అందించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని అందువలన ప్రభుత్వ ప్రతిష్టత పెరుగుతుందని లేనియెడల చరిత్రను స్మరిస్తే ప్రజలు పతనం చేస్తారని అన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ బీఎన్ స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో బలమైన ప్రజా ఉద్యమాలు బలపడనున్నాయని అందుకు వామపక్ష కమ్యూనిస్టు పార్టీలతో పాటు అనేక సామాజిక శక్తులు మేధావులు జర్నలిస్టులు ఏకమవుతున్నారని అది బలపడకముందే ప్రభుత్వం బీఎన్ స్మృతి చిహ్నాలను ఏర్పాటుచేసి తన గౌరవాన్ని కాపాడుకోవాలని ఎడల ప్రజల ఆగ్రహాన్ని సావిచూడవలసి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, సిపిఐ నాయకులు దంతాల రాంబాబు, మాస్ లైన్ నాయకులు గొడ్డలి నరసయ్య, జర్నలిస్టు దేగల జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, అడ్వకేట్ అయోధ్య తెలంగాణ మహాసభ నాయకులు వెంకట్ యాదవ్, బయ్యు మల్లికార్జున్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, బుద్ధ సత్యనారాయణ, బూర రాములు, చినపంగి నరసయ్య, ఎంసీపీఐయు జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, నక్క శ్రీనివాస్, ఎలుగురి రమేష్, బచ్చుకోటయ్య, మోరపాక ఉగ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐదురుకంటే ఎక్కువ గుమికూడటంపై నిషేధం

## రూరల్ డివిజన్‌లోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు

కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 11 జరగనున్న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రశాంతత కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, భారతీయ నాగరిక్ సురక్ష సంహితలోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, రామడుగు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం, సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది. ఈ ఉత్తర్వులు 9వ తేదీ మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుంచి 11వ తేదీ గురువారం రాత్రి 11గంటల 59నిమిషాల వరకు 24గంటలు అమలులో ఉంటాయి. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలనీ కోరారు.

మద్యం దుకాణాలు మూసివేత

కరీంనగర్ జిల్లాలో ఈనెల 11వ తేదీన జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే చొప్పదండి, గంగాధర, రామడుగు, కరీంనగర్ రూరల్, మరియు కొత్తపల్లి ఐదు మండలాల పరిధిలో నేటి సాయంత్రం 6:00 గంటల వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదు.




నిషేధాజ్ఞల అమలు

ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి (Sec 163 BNSS) అమలులోకి వచ్చాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం.

మద్యం దుకాణాలు బంద్‌లి సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.

పోలింగ్ వివరాలు

పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించబడుతుంది.

ఓట్ల లెక్కింపు

పోలింగ్ ముగిసిన అనంతరం సాయంత్రం ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి జరుగుతుంది.

# సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు,విజయానికి మెట్టు

## – గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సింక్రోనీ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెడ్ ప్రవేశ్ శర్మ

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 9 :

విద్యార్థులకు అభిరుచి ఉన్న ఒక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం వల్ల కొత్త వాటికి అనుగుణంగా సులువుగా మారవచ్చని, త్వరగా నేర్చుకోవచ్చని సింక్రొనీలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెచ్ ప్రవేష్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం విద్యార్థులతో 'వైర్ లెస్ నెట్ వర్కులలో భద్రతా సవాళ్లు, సాంకేతికతలు' అనే అంశంపై ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థి జీవితం నుంచి అనుభవజ్ఞుడైన వృత్తినిపుణుడిగా తన ప్రయాణం యొక్క స్ఫూర్తిదాయకమైన కథనంతో ప్రారంభించి, విద్యార్థులను ప్రశ్నలు అడమని ప్రోత్సహించడమే గాక, చురుకుగా ఉండడం, స్పష్టత కోసం వారిని ప్రేరేపించారు. అభివృద్ధి, రూపకల్పన, విస్తరణ వరకు %-% సాంకేతికత యొక్క మొత్తం జీవితచక్రంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను శర్మ నొక్కి చెప్పారు. సైబర్ భద్రత వేగంగా విస్తరిస్తోందని, ప్రభుత్వ రంగంతో పాటు మంచి కెరీర్ అవకాశాలు, అధిక వేతనంతో కూడిన మంచి డిమాండ్ ఉన్న రంగమని ప్రవేష్ శర్మ తెలియజేశారు. విద్యార్థులు ఇష్టంతో నేర్చుకోవాలని, విస్తృతంగా అధ్యయనం చేయాలని, ఈ రంగంలో రాణించాలనే ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. డేటా సైన్స్, కృత్రిమ మేధస్సులతో సంభవిస్తున్న ప్రధాన మార్పును శర్మ అంచనా వేస్తూ, అభివృద్ధి చెందుతున్న ఐటీ ల్యాండ్ స్కేప్ పై లోతైన అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాలను నిరంతరం నేర్చుకోవడం, కొన్నింటిని వదిలేయడం




కూడా అవశ్యమన్నారు. సంచార్ సాథీ యాప్ పై ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన డిజిటల్ భద్రతా చర్యలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రవేష్ శర్మ వివరించారు. డిజిటల్ సాంకేతికతపై అంతగా అవగాహన లేని సామాన్య ప్రజలను సైబర్ బెదిరింపులకు గురిచేస్తున్నట్టు ఆయన గుర్తించారు. సైబర్ భద్రతా సంఘటనలు, సైబర్ దాడులను నివారించడంలో ముందస్తుగా గుర్తించడం చాలా కీలకమని ఆయన స్పష్టీకరించారు. గీతం అక్రిడిటేషన్, ర్యాంకింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. మంజునాథాచారి అతిథిని విద్యార్థులకు పరిచయం చేయగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ జానీ బాషా వందన సమర్పణ చేశారు. ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ చెన్నుపాటి సుమంత్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ప్రధాత, జాతీయ కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు జిల్లా, నగర కాంగ్రెస్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర అధ్యక్షులు అంజన్ కుమార్, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సోనియా గాంధీ 2004 నుంచి 2014 వరకు యూపీఏ చైర్ పర్సన్ గా ఉన్నారని, అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఈ దేశంలో ఎన్నో విప్లవత్మకమైన కార్యక్రమాలు, చట్టాలు తీసుకొచ్చి అభ్యున్నతికి పాటుపడ్డారు. సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత, విద్యాహక్కు చట్టం, పేదోడి కడుపునింపే ఉపాధి హామీ పథకాన్ని సోనియా గాంధీ ప్రవేశపెట్టినారని గుర్తుచేశారు. దేశమంతా సోనియా గాంధీ పీఎం పదవి చేపట్టాలని చెప్పి కోరితే ఆ పదవికంటే దేశ ప్రయోజనాలు ముఖ్యమని భావించి వద్దన్నారని చెప్పారు.

దేశం ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికి వందేమాతరం ను తెర పైకి తీసుకువచ్చారని చెప్పారు.

అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలోనగరంలోని ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ఎస్ ఆర్ ఆర్ వాకర్స్ , కాంగ్రెస్ నేత చక్రధర్ రావు, వీర దేవేందర్ పటేల్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను నగర కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్ కట్ చేసి పంపిణీ చేశారు అనంతరం వాకర్స్ కు రాగిజావ పంపిణీ చేసినారు.

మాజీ కార్పొరేటర్ టేల భూమయ్య ఆధ్వర్యంలో కోతి రాంపూర్ గిద్దె పెరుమండ్ల స్వామి ఆలయంలో మాజీ కార్పొరేటర్ భూమయ్య ఆధ్వర్యంలో అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించినారు.కాంగ్రెస్ నేత బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎ.మోసిన్ ఆధ్వర్యంలో కారా?నా గడ్డ ఓల్డేజ్ హోమ్ లో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసినారు. నగర కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో కారా?నా గడ్డ



గాంధీ చౌక్ వద్ద అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరిపినారు.

మైనారిటీ సెల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు అహ్మద్ అలీ ఆధ్వర్యంలో కాపువాడ కరీముల్లా షా దర్గాలో కర్ర రాజశేఖర్ హాజరై సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ ఆధ్వర్యంలో తీగల వంతెన వద్ద షేరెల్లి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిపినారు.ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరేపల్లి మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, పహాడ్, ఆకారపు భాస్కర్ రెడ్డి, వంగల విద్యాసాగర్, గడ్డం విలాస్ రెడ్డి, చర్ల పద్మ, అజీమ్ మహమ్మద్, కుర్ర పోచయ్య, వెన్నం రజిత రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, పడిశెట్టి భూమయ్య, దుబ్బ నీరజ, సలీముద్దీన్, ఇమ్రాన్, గంగుల దిలీప్, మునిగంటి అనిల్, కోదూరి రవీందర్ గౌడ్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, పెద్ది గారి తిరుపతి, రామిడి తిరుపతి, తోట అంజయ్య, షబానా మహమ్మద్, శిల్ప, యనమల మంజుల, మామిడి సత్యనారాయణ రెడ్డి, నెల్లి నరేష్, అబ్దుల్ బారి, బషీరుద్దీన్, పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్, స్వప్న శ్రీ, జీడి రమేష్, ములకల కవిత, పొన్నం మధు మంద మహేష్, కాంపల్లి కీర్తి కుమార్, కుంభాల రాజ్కుమార్, నాగుల సతీష్, , గంధకల్పన, మాదాసు శ్రీనివాస్, ముక్క భాస్కర్, వాసిం, గడప అజయ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీరాములు పాల్గొన్నారు.

# సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లు అవకతవకలపై విచారణ జరపాలి

## రైతుల ధాన్యం సేకరణలో నిలువు దోపిడీ

### వ్యాపారిపై చర్యలు తీసుకోవాలన్న సిపిఐ నాయకులు

కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

జమ్మికుంటలోని సప్తగిరి మిల్లులో చేస్తున్న నిలువు దోపిడీ, అవకతవకలపై ఉన్నతస్థాయిలో విచారణ జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లలో భాగంగా రైతుల ద్వారా ఐకెపి కేంద్రాల నుంచి సేకరించిన వడ్లను అలాట్ మెంట్ చేసిన జమ్మికుంట సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లులో దోపిడీకి పాల్పడుతూ సదరు మిల్లు వ్యాపారి లబ్ధిపొందుతున్నాడని ఆరోపించారు. వారికి కేటాయించిన ఐకెపి ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యంలో తేమ, తాలు, తప్ప వంటి లోటు పాట్లను ఆసరాగా చేసుకుంటూ రైతులను తీవ్రంగా దోపిడీ చేశారని పేర్కొన్నారు. సదరు సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లులో ఐకెపి కేటాయించిన





ధాన్యానికి, మిల్లు ద్వారా చూపించిన ట్రక్ షీట్ లో భారీగా వ్యత్యాసం చూపిస్తూ రైతులను నిలువు దోపిడీ చేశారని తెలిపారు. ఒక్కో రైతుల నుంచి 10,20, 30 ఇలా క్వింటాళ్ల కొద్ది వ్యత్యాసం చూపించి సదరు మిల్లు వ్యాపారి భారీ దోపిడీకి పాల్పడ్డారని పేర్కొన్నారు. అటు ఐకెపి కేంద్రాల నిర్వాహకులను, ఇటు అధికారుల కనుసన్నల్లోనే దోపిడీ జరిగిందని బలమైన అనుమానం కలుగుతోందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, పెట్టుబడుల భారంతో చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకుందామన్నా రైతులకు కష్టాలు తప్పడం లేదన్నారు. ఐకెపి కేంద్రాల్లో వడ్లు ఆరబోసి తేమ శాతం వచ్చిన తర్వాత జరిగిన కొనుగోళ్ల అనంతరం మిల్లులకు చేరవేసేదాక రైతులకు తిప్పలు తప్పడం లేదన్నారు. రోజుల తరబడి ఆరబోసి వానదేవుడిని ప్రార్థించుకున్న పంట విక్రయించుకున్న తర్వాత రైతుకు కనీస మద్దతు ధర దక్కడం గగనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లుల వ్యాపారులు ప్రభుత్వాన్ని, అధికారులను శాసించే విధంగా వ్యవహరించినా చర్యలు లేకపోవడం దురదృ ష్టకరమన్నారు. సదరు సప్తగిరి మిల్లు గతంలో వడ్లను మరాడించి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని సకాలంలో ఇవ్వకున్నా చర్యలు కానరాలేదనికోట్లాది రూపాయలలో బ్యాంకు గ్యారంటీలు చెల్లిస్తూ రైతులను నిలువు దోపిడీ దందా కొనసాగిస్తున్నారని అన్నారు. అందుకు కొంత మంది అధికారులు సైతం మద్దతిస్తున్నారని ఆరోపించారు. సదరు సప్తగిరి ఇండస్ట్రీస్ రైస్ మిల్లు వ్యాపారి ధాన్యం కేటాయింపుల విషయంలో అధికారులకు సరైన పూచీకత్తులు ఇవ్వకున్నా దందా యధేచ్చగా సాగించాడని, వందలాది మంది రైతుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో జరిగిన ఈ దోపిడీని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జమ్మికుంట మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య, వీణవంక మండల కార్యదర్శి రాంగోపాల్, సమ్మయ్య పాల్గొన్నారు.

# 44 గంటల ముందే ప్రచారాలు నిలిపివేయాలి : జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9 (భారత శక్తి) : పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా



మండలాల్లో నిశ్శబ్ద వాతావరణం అమలులోకి వస్తుందని జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కాలంలో బయట నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని ఆయన స్పష్టంచేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత: సీపీ గౌస్ ఆలం

కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. మంగళవారం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

పటిష్ట భద్రతా ప్రణాళిక,సున్నితమైన కేంద్రాలు

గత సంఘటనల ఆధారంగా, శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటిని సున్నితమైన, సమస్యాత్మక కేంద్రాలుగా వర్గీకరించారు. ఈ కేంద్రాలు కమిషనరేట్ పరిధిలోని మొత్తం పోలింగ్ కేంద్రాల్లో 19 శాతం వరకు ఉన్నాయని సీపీ తెలిపారు. ఈ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరిస్తారు. ఈ ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఒక స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో (రూట్) ఒక రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

క్లస్టర్ పెట్రోలింగ్

కమిషనరేట్ పరిధిని మొత్తం 104 క్లస్టర్‌లుగా విభజించారు. ఎన్నికలు ప్రారంభం నాటి నుండి ఈ క్లస్టర్లలో ప్రివెంటివ్ పెట్రోలింగ్ నిర్వహించడానికి సిబ్బందిని కేటాయించారు.

రాత్రి గస్తీ

ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో నిత్యం జరిగే పెట్రోలింగ్‌తో పాటు, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను అదనంగా రాత్రి గస్తీ





కోసం కేటాయించారు.

ఫ్లాగ్ మార్చ్‌లు, అవగాహనశాంతి భద్రతలు, విశ్వాసాన్ని పెంచేందుకు ఫ్లాగ్ మార్చ్‌లను తప్పనిసరిగా నిర్వహించాలని సీపీ ఆదేశించారు. ఈ మార్చ్‌లలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించాలని సూచించారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలు

ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలు

నమోదైన అక్రమ మద్యం కేసులు 132

స్వాధీనం చేసుకున్న మద్యం విలువ ?10,71,150 మొత్తం 1447.7 లీటర్లు,

ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు 06

నగదు స్వాధీనం 1,00,000 రూపాయలు, (నగునూరు X రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడింది. ఏకగ్రీవమైనవి 05 సర్పంచులు, 387 వార్డు సభ్యులు.

బుక్‌లెట్ విడుదల, రౌడీ షీటర్లపై చర్యలు

ఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన మరియు చేయకూడని పనుల గురించి వివరాలు పొందుపరిచిన ఒక చిన్న హ్యాండ్‌బుక్‌లెట్‌ను తయారు చేసి అధికారులందరికీ అందజేశారు.

రౌడీ షీటర్లు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్‌లను పూర్తిగా పూర్తి చేసి, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీపీ వెల్లడించారు.ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.


# శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 9 (భారత శక్తి): జిల్లాలో మూడు విడతలుగా జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, జిల్లా పోలీసు శాఖ తరఫున అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ముందస్తు చర్యల భాగంగా రౌడీ షీటర్లు, అపరాధ ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ఇప్పటికే బైండోవర్ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే కాకుండా పోలీసు హాజరు, కట్టుదిట్టమైన భద్రతాలి) చర్యలను ప్రజలకు స్పష్టంగా చాటిచెప్పామని తెలిపారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, క్రమశిక్షణ చర్యలు అమలు చేయబడతాయి. నిఘా బృందాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ టీమ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసేలా పక్కా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. అభ్యర్థులు, కార్యకర్తలు మరియు ఓటర్లు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల, మాట్లాడుతూ“శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ మా ప్రధాన ధ్యేయం.ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.” అని తెలిపారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) డిసెంబర్ 09: కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కేకులు కట్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పునాధులలో ఒకటిగా నిలిచిన యుపీఏ మాజీ చైర్మన్ సోనియా గాంధీ జన్మదినాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరిపారు.ఉదయం పార్టీ జెండావందనంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు ఆమె దేశ రాజకీయాల్లో చేసిన సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ గారు మాట్లాడుతూ,“సోనియా గాంధీ గారి నాయకత్వం దేశాన్ని ప్రజాస్వామ్య విలువల దిశగా నడిపించింది. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె అడుగుజాడల్లో నడవాలని మా సంకల్పం” అని తెలిపారు.తరువాత పార్టీ తరఫున పేదలకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐరన్ సందీప్ కుమార్, గుడుగుల శ్రీనివాస్, గోనే శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఉరదండ నరేష్ , చాట్ల రాజేశ్వర్, కన్నయ్య, పుట్నాల శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, అజ్మత్, అతిక్, శివ కృష్ణమూర్తి, అన్వర్, ఎజాజ్, సత్యం, రాజు, సుదర్శన్, సల్మాన్, భూమనీ బాలరాజ్ , లక్క పతిని గంగాధర్, నమ సిరాజ్, గంప ప్రసాద్ , షేరు, అంజద్ , లడ్డు, కిరణ్, శిరీష్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానిక యువకులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రెండవ రోజు గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 9:



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండవ రోజు సైతం పెట్టుబడుల వరద కొనసాగింది. సమ్మిట్ రెండవ రోజున తెలంగాణ రాష్ట్రానికి వివిధ రంగాలలో ?1,11,395 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మొత్తం రెండు రోజుల్లో కలిపి సుమారు ?3 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు ) కుదిరాయి.రెండవ రోజు రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, అరబిందో ఫార్మా, హెటెరో, మరియు భారత్ బయోటెక్ వంటి ప్రధాన సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. లంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ: రాష్ట్ర ప్రభుత్వం యొక్క 2047 నాటికి తెలంగాణను %వి%3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# ఎల్లారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి చాట్ల మల్లేశం ప్రచారం జోరు ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపియ్యాలి

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 9 :



సదాశివపేట మండలంలోని ఎల్లారం గ్రామంలో సర్పంచ్ చాట్ల మల్లేశం ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను నేరుగా తెలుసుకోవడంపై ఆయన దృష్టి సారించారు.ప్రజలే శక్తి, గ్రామమే అభివృద్ధి కేంద్రంగా ఉండాలని భావిస్తున్నానని మల్లేశం తెలిపారు. గ్రామంలో మురికి కాల్వలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి సమస్య, క్రీడా ప్రాంగణం వంటి అంశాలపై ప్రజల నుండి వచ్చిన సూచనలు, అభ్యర్థనలను ఆధారంగా తీసుకుని పరిష్కార మార్గాలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామాభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకొని పలు రంగాల్లో రూపకల్పన చేసిన పనులు విజయవంతం అవుతాయన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజల సహకారం లభిస్తే గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మల్లేశం స్పష్టం చేశారు.

# నీటిపారుదలశాఖ రాష్ట్ర ఆడహాక్ కమిటీ కన్వీనర్ సంగెం

## టీఎన్జీవో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం



కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):

టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా కార్యదర్శి, ఆ శాఖ సూపరిండెంట్ సంగేం లక్ష్మణరావు నీటిపారుదల శాఖ రాష్ట్ర అడ హక్ కమిటీ కన్వీనర్‌గా నియమితులయ్యారు. మంగళవారం పదవిని స్వీకరించిన సందర్భంగా టీఎన్జీవో జిల్లా శాఖ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానించారీ. సంఘం నాయకులు, ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి నేతలుగా ఎదిగి బాధ్యతలు చేపట్టడం టీఎన్జీవో సంఘానికి గర్వకారణమన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు మారం జగదీశ్వర్ గతంలో ఇరిగేషన్ శాఖ రాష్ట్ర అధ్యక్షులుగా, నాయకత్వం స్థానంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి శ్రీ సంగేం లక్ష్మణరావుకు అవకాశం దక్కడం కరీంనగర్ జిల్లాకు ప్రత్యేకత సంతరించుకుందన్నారు. ఆయన క్రమశిక్షణ, సంఘనిబద్ధత, నిరహంకార వైఖరి, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చూపిన నిజాయితీ, కృషి వంటి లక్షణాలు ఆయనను ఈ పదవికి అర్హుడిగా నిలబెట్టాయని తెలిపారు. రాష్ట్ర కన్వీనర్‌గా ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా టీఎన్జీవో శాఖ తరపున అభిలషించారు.

అలాగే, ఈ నియామకానికి కీలకంగా సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ లకు కరీంనగర్ జిల్లా టీఎన్జీవో సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది. సంఘం అభివృద్ధిలో జిల్లా నాయకత్వం, ఉద్యోగుల ఐక్యత కీలకమని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా ఉద్యమకారులకు, నాయకులకు పుట్టినిల్లు, నాయకులను తయారు చేసే కర్మశాల లాంటిదని. ఈ నేల నుండి రాష్ట్ర స్థాయి నాయకులు వెలుగు చూడటం సహజంమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, గేజిటేడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి, టీఎన్జీవోల సంఘం కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా నాయకులు ఇరుమల్ల శారద, సునీత, నాయకులు రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, పోలు కిషన్, నాగరాజు, కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి, కామ సతీష్ పటేల్, లవ కుమార్, వెలిచాలా శ్రీనివాసరావు, కరుణాకర్, అజ్గార్ అలీ, శంకర్, జగన్ గౌడ్, కమలాకర్, శంషుద్దీన్, నారాయణ, పూర్ణచందర్, రాజయ్య, విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రలో కేసీఆర్ పేరు నిలిచిపోతుంది

## –విజయ దివస్ వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు – బడుగుల లింగయ్య యాదవ్

## –సూర్యాపేటలో ఘనంగా విజయ దివస్ వేడుకలు



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి ) డిసెంబర్ 9:తెలంగాణ చరిత్రలో కేసీఆర్ పేరు తరతరాలుగా చిరకాలం నిలిచిపోతుందని తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా పదేండ్ల పాటు బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్ చేసిన కెసిఆర్ పేరు తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని మాజీ రాజ్యసభ సభ్యులు, బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. కెసిఆర్ ఆమరణ నిరాహారదీక్షతో డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన చేయడంతో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో విజయ దివస్ కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి గాలిలోకి గులాబీ బెలూన్ లు ఎగరవేసి అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగివచ్చిన యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 14 ఏళ్లు ఉద్యమం నిర్వహించిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు కోరడంతో పదేళ్లపాటు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే గ్రామ గ్రామానికి మిషన్ భగీరథ మంచినీరు అందించడంతో పాటు మిషన్ కాకతీయ కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతుల సాగునీటి కష్టాలు తీర్చాడని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంతో పాటు సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకొని దేశానికి రోల్ మోడల్ గా చేసిన కేసీఆర్ ను తెలంగాణ ప్రజానీకం ఎప్పటికీ మర్చిపోదన్నారు. డిసెంబర్ 9ని విజయ దివస్ గా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేసిన బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, నాయకులు ఆకుల లవకుశ, తాహిర్ పాషా, బత్తుల రమేష్, సుంకరి రమేష్, బండారు రాజా, సయ్యద్ సలీం, మొయినుద్దీన్, కరాటే సయ్యద్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, అంగోతు భావ్ సింగ్, మద్దెల వీరస్వామి, సల్మా మస్తాన్, కరుణ శ్రీ, చనగాని అంజమ్మ, కల్లేపల్లి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నగర శాఖ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు


కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశానుసారం నగర బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. మంగళవారం తెలంగాణ చౌక్ లో జరిగిన వేడుకలకు పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు లు హాజరై తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, గులాబీ రంగుకల గాలి బెల్లున్ ల ను గాలి లోకి వదిలారు. అనంతరం కోర్టు చౌరస్తా లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా నగర అధ్యక్షులు హరిశంకర్ మాట్లాడుతూ కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో సాగిన పోరాటంలో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి మైనార్టీ అధ్యక్షులు షౌకత్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్వి అధ్యక్షులు బొంకురి మోహన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నాయకుడు కుమారస్వామి... గెలుపు బాటలో ఫుట్బాల్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)డిసెంబర్9:




హనుమకొండ జిల్లా, ఐనవోల్ మండలం లోని వనమాల కనపర్తి గ్రామానికి చెందిన సింగారపు కుమారస్వామి బిఅరెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా సర్పంచ్ బరిలో పోటీలో వున్నారు.సింగారపు కుమారస్వామి తండ్రి సింగారపు కట్టయ్య 1981లో ఎస్సీ జనరల్ కావడంతో ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నికయ్యారు.అప్పుడే సర్పంచ్ సింగారపు కట్టయ్య గ్రామానికి సర్పంచిగా చేసి తండ్రి చేసిన మంచి పనులను వివరించారు.గ్రామంలో త్రాగునీరు ఇబ్బందులు గమనించి నీళ్ల భావి వేయించారు.అంతేగాక గ్రామంలో కరెంట్ పోల్స్ లైన్ తీయడం,వీధిలైట్లు ఏర్పాటు చేయడం,పారిశుద్ధ్య పనులు ఇంకా ఎన్నో మంచి మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది.తండ్రి బాటలో తనయుడు నడవాలనే ఉదేశ్యంతో 2001లో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నానని సర్పంచ్ అభ్యర్థి కుమారస్వామి తెలిపారు.2001లో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో పనిచేస్తున్నాను.2006 గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఒకటవ వార్డు మెంబర్గా ఓటమి చెంది,ప్రస్తుతం 2025 గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి అధిక మెజార్టీతో గెలిచి గ్రామాన్ని అభివృద్ధి వైపు దిశగా తీసుకువెళ్లాలని సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నానన్నారు.గ్రామ ప్రజలు,యువకులు,మహిళలు పుట్బాల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# సోలిపేట గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## –గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశాం

## –మళ్లీ గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తాం

## –మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి...మాజీ సర్పంచి శోభారాణి



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)డిసెంబర్ 9:

తమ స్వగ్రామమైన సోలిపేట గ్రామాన్ని అన్నివేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటామని గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అది తమకు వచ్చినట్లుగా భావిస్తామన్న సంగతి గ్రామ ప్రజలందరికీ తెలుసునని సూర్యాపేట మండల మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, సోలిపేట గ్రామ మాజీ సర్పంచ్ శోభారాణిలు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముందుగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తమ తండ్రి కాలం నుండి తమ హయాంలో తన భార్య హయాంలో తాము సోలిపేట గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు.పార్టీ ఏదైనా గ్రామం అభివృద్ధి కావాలంటే ఆ గ్రామానికి నాయకత్వం వహిస్తున్న నాయకులలో గ్రామాన్ని అభివృద్ధి చేయాలి అనే చిత్తశుద్ధి ఉండాలని తెలిపారు.నాయకుల్లో అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి లేకుండా ఊరికే ఎవరు అభివృద్ధి జరిగించరని గుర్తు చేశారు. తమ తండ్రి బీరవోలు సంజీవరెడ్డి సిపిఎం పార్టీ నాయకుడిగా ఉంటూ సోలిపేట గ్రామంలో పేద ప్రజల అభ్యున్నతికోసం ఎంతో కృషి చేశారని తెలిపారు.ఆయన బాటలోనే తాము సోలిపేట ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా తమ నాయకత్వంలో గ్రామ ప్రజలందరూ ఒక ధైర్యంతో ఉన్నారని వివరించారు. గ్రామంలో సిసి రోడ్లు వీధిలైట్లు తాగునీరు పలు రకాల కార్యాలయాలు నిర్మించి ప్రజలకు అంకితం ఇచ్చామని వివరించారు. అదేవిధంగా శోభారాణి మాట్లాడుతూ తమ కుటుంబం సోలిపేట గ్రామం ప్రజలను ప్రాణప్రదంగా ప్రేమిస్తామని వివరించారు. ఎన్నికలు ఉన్న లేకపోయినా గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకునే స్వభావం తమ మామగారి నుండే తమ కుటుంబానికి వచ్చిందని వివరించారు.గతంలో రెండుసార్లు సర్పంచిగా తనకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ఎంతో అభివృద్ధి చేసి చూపించామని ఈసారి కూడా తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఇంకా ఎంతో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ మద్దతుదారులను సర్పంచులుగా గెలిపించండి: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):



గ్రామ అభివృద్ధితోపాటు ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ముందుకు వచ్చిన ఎలుక రాజును సర్పంచుగా గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజుతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ పాత వారికే కాకుండా ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చే యువకులకు అవకాశం ఇవ్వాలన్నారు. రాజును గెలిపిస్తే రేణికుంట సమగ్ర అభివృద్ధికి తోడ్పడతానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో రూ.6 లక్షలతో ఓపెన్ బావి నిర్మించామని, రూ.5.60 లక్షలతో స్కూల్ కాంపౌండ్ వాల్, రూ. 4 లక్షలతో వంట గది, రూ.3 లక్షలతో హైస్కూల్ ప్రత్యేక మరమ్మతులు చేయించామని, రూ. 50వేలతో హైస్కూల్ కు క్రీడా సామాగ్రి అందజేశామన్నారు. అంతే కాకుండా దాదాపు 30 లక్షలతో గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్లు నిర్మించామని, లక్షా 50వేలతో మంచినీటి పైప్ లైన్ వేశామన్నారు. అలాగే 19 మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా కార్డుల్లో అదనపు పేర్లు చేర్పించిడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం కింద 43 ఇండ్లు మంజూరు చేయగా, 36 ఇండ్లు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నట్టు ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచు, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే గ్రామస్తులను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజు, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు,గోపు మల్లారెడ్డి,తమ్మనవేణి రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని సంపత్ కుమార్, బోనాల కరుణాకర్, వార్డు అభ్యర్థులు,నాయకులు తమ్మనవేణి స్వప్న,కుంబం లక్ష్మి, బి.రాజమణి, బామండ్ల సంపత్, బి. కవిత, జె.సునీల్ రెడ్డి, ఎలుక మహేశ్, బి.తిరుపతి, కుంబం అశోక్, ల్యాగల మల్లారెడ్డి,పోతుగంటి భారతి, పూదరి విజయ, బోయిని రేణుక, నరహరి గోపాల్ రెడ్డి, ఎలుక శ్రీధర్, కోడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ కలెక్టరేట్ లో ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

## విగ్రహావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)డిసెంబర్9: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. కలెక్టరేట్ ను సందర్శించే ప్రజలకు, అధికారులకు ఈ విగ్రహం ప్రేరణగా నిలుస్తోంది. తెలంగాణ గౌరవం, సాంప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్,




డిఆర్డివో మేన శ్రీను, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిటిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలి: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



సంగారెడ్డి, డిసెంబర్ 09(భారత శక్తి):విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.మంగళవారం జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను, శుభ్రతను, విద్యార్థుల హాజరును, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. కలెక్టర్ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తూ సిలబస్ పూర్తయిందా, బోధన విధానం ఎలా ఉంది, పాఠాలు అర్థమవుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరాతీశారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చదువులో ముందుండాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ప్రతిరోజూ పునశ్చరణ చేయాలని సూచించారు.ప్రధానోపాధ్యాయురాలిని మొత్తం విద్యార్థుల సంఖ్య, రోజువారీ హాజరు, బోధన , తరగతుల నిర్వహణకుసంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ విద్యార్థుల పూర్తి హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలనీ,సిలబస్‌ను నిర్ణీత సమయానికి పూర్తిచేసి, రివిజన్ క్లాసులను నిర్వహించాలన్నారు. విద్యార్థులను పరీక్షలకు అన్ని విధాల సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు, తహసిల్దార్ మధుకర్ రెడ్డి,ఇంచార్జీప్రధానోపాధ్యాయురాలు సుధ ,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బిజెపి కనుమరుగు ఖాయం

## గ్రానైట్ పేరిట గత బిఆర్ఎస్ పాలకులు చీకటి దందా

### స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే గెలుపు
### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల



కరీంనగర్, డిసెంబర్ 9 (భారతశక్తి ప్రతినిధి):సర్పంచ్ మొదలుకొని ఎంపీటీసీ జెడ్పిటిసితో పాటు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి సుపరిపాలన గ్రామాలకు శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు కనుమరుగవుతాయని ఆరోపించారు. ఆయా పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బిఆర్ఎస్ బిజెపి దుకాణం బంద్ కాబోతుందని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో గ్రానైట్ పరిశ్రమ పేరిట గత బిఆర్ఎస్ పాలకులు కోట్లాది రూపాయల దోచుకుతిన్నారని మండిపడ్డారు. మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలిచాల రాజేంద్రరావు మాట్లాడారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూపర్ సుపరి పాలన అందిస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. 8 లక్షల కోట్ల అప్పున్న ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు బ్రహ్మాండంగా కొనసాగుతున్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక మహత్తర పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సన్నబియ్యం పంపిణీ రేషన్ కార్డులు అందజేత రైతు భరోసా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం ఆర్టీసీలు అద్దె బస్సు అద్దె బస్సుల ను అందించి వాటికి యజమానులుగా చేయడం గ్రామాలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడం వంటి అనేక మహత్తరమైన అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్నారని రాజేంద్రరావు తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలంలో 20 గ్రామాల్లో కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులను ప్రజల అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఖాయమని తాను పర్యటించిన సమయంలో ఇదే విషయాన్ని ప్రజలు వెల్లడించారని తెలిపారు. బావు పేటను గత బిఆర్ఎస్ పాలకులు గ్రానైట్ పేరిట అడ్డగా మార్చుకొని కోట్లాది రూపాయలు దోపిడీకి పాల్పడ్డారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఇకపై అలాంటి ఆటలు సాగవని దోపిడీకి పాల్పడే వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. వారి తాట తీయడం ఖాయమని హెచ్చరించారు. కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలబడాలని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో బద్ది పెళ్లి బహుదూరా?న్పేటలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ గడ్డను కాంగ్రెస్ అడ్డగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ జెడ్పిటిసి ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీదే విజయం ఖాయమని కరీంనగర్ ను కాంగ్రెస్ అడ్డాగా తీర్చిదిద్దుతామని రాజేందర్ రావు వెల్లడించారు. కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాల్లో అన్ని గ్రామాలను సందర్శించానని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు స్పష్టం చేశారని రాజేంద్రరావు తెలిపారు. సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని అత్యధికంగా సర్పంచ్ స్థానాలను సాధించి తీరుతామని పేర్కొన్నారు.

# మొదటి విడత ఎన్నికల ప్రచార గడువు ముగింపు ఆరు మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు..మద్యం దుకాణాలు మూసివేత

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 9 (భారత శక్తి): జిల్లాలో ఈనెల పదకొండవ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే ఆరు మండలాలు అయిన దస్తురాబాద్, ఖానాపూర్, పెంబి, కడెం, లక్ష్మణచందా, మామడల పరిధిలో నేటి సాయంత్రం ఐదు గంటల (17:00 గం.లు) వరకు తప్పనిసరిగా అభ్యర్థులు తమ ప్రచారాన్ని



ముగించాలని స్పష్టం చేశారు. గడువు ముగిసిన తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదు. నిషేధాజ్ఞల అమలు: ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఆరు మండలాల్లో నిషేధాజ్ఞలు ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి (సెక్షన్ 163 %దీచీూా%) అమలులోకి వస్తాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం.మద్యం దుకాణాలు బంద్:ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.కాగా మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను 11వ తేదీ, గురువారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుంది.పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) సాయంత్రం ఓట్లను లెక్కించి, ఫలితాల వెల్లడి జరుగుతుంది.

# మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదు:

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని






ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 9 (భారత శక్తి):మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల వారిగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించే సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలు, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఆరు మండలాల్లో 120 గ్రామ పంచాయతీ స్థానాలకు మొదటి దశ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు, పిఓ, ఓపిఓ, ఇతర అధికారులను అవసరానికి అదనంగా నియమించుకోవడంతో పాటు, వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. సరిపడినంత పోలింగ్ సామాగ్రి అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం మాట్లాడుతూ, మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే దాదాపు ఓటరు స్లిప్ ల పంపిణీని పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ చేసేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ఆర్డీవో రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, జెడ్పీ సీఈవో శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, డిసెంబర్ 9(భారతశక్తి ప్రతినిధి):అవినీతి రహిత సమాజం మనందరి లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అవినీతి వ్యతిరేక దినోత్సవ పోస్టర్లు ఆవిష్కరించారు. అవినీతిని నిరోధిస్తామని అధికారులు, ఉద్యోగులు కలెక్టర్ తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఇన్స్ స్పెక్టర్ కృష్ణ కుమార్, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# సోనియా గాంధీ గొప్ప నాయకురాలు

### –టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
### –ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 9:

దేశ ప్రజలు దేవతా మూర్తిగా కొలిచే ఇందిరా గాంధీ కోడలు సోనియాగాంధీ దేశ రాజకీయాలపై తనదైన ముద్ర వేశారని ఇది ఒక చరిత్రని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ అడుగుజాడల్లో ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ ఆదర్శాలతో యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ దేశ ప్రజలకు ఉపాధి హామీ పథకంతో ఆర్థికంగా ఎదిగేలా కృషిచేసిన గొప్ప నాయకురాలు అని కీర్తించారు. దేశ రాజకీయాలపై సోనియాగాంధీ చెరగని ముద్రవేశారన్నారు. రాజీవ్ గాంధీ ఆలోచన విధానాలను అనుసరిస్తూ ప్రజలకు మేలు జరిగేలా యూపీఏ ప్రభుత్వ హయాంలో జన రంజక పాలన అందించారని ప్రశంసించారు. సోనియాగాంధీ ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే నేతృత్వంలో ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల కాలంలో నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం 2 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 కు గ్యాస్ సన్న బియ్యం తెల్ల రేషన్ కార్డులు ఇలా సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రివర్గం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఆర్టీసీని మూసివేయాలని గత ప్రభుత్వం ఆలోచన చేసిన అలాంటిది ఉచిత బస్సుతో ఆర్టీసీని లాభాల్లోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన అభయహస్తం కాంగ్రెస్దే అని అన్నారు. తెలంగాణ ప్రజలకు నాయకులకు ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి మాట నిలుపుకున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే గొప్ప వ్యక్తి సోనియా గాంధీ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎవరికి స్వేచ్ఛ లేదని మీడియాకు స్వేచ్ఛ లేదని ధర్నాలు నిరసనలు తెలిపే స్వేచ్ఛ కూడా ఇవ్వలేదన్నారు. టిఆర్ఎస్ ప్రజా స్వేచ్ఛను హరించిన ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్ పునరుద్ధరించారని స్పష్టం చేశారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ‘పసుపు నూనె’తో.. ప్రయోజనాలెన్నో!

అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ వాడడం మనకు అలవాటే! ఈ క్రమంలో పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన అత్యవసర నూనె వల్ల కూడా సౌందర్యపరంగా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

**మొటిమలకు విరుగుడు!**

* సీబమ్ ఉత్పత్తి పెరగడం వల్ల చర్మంపై ఎక్కువ నూనె ఉత్పత్తై జిడ్డుగా మారుతుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు ఏర్పడతాయి. సీబమ్ ఉత్పత్తిని క్రమబద్ధీకరించి.. జిడ్డుదనాన్ని తొలగించడంలో పసుపు నూనె కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా మొటిమల బెడద తగ్గుతుంది.
* ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. చర్మానికి తేమనందించి పొడి చర్మ సమస్యను దూరం చేస్తాయి.
* ముఖంపై ముడతలు, గీతలు రాకుండా చేసి.. తద్వారా నవ యవ్వనంగా కనిపించేలా చేసేందుకు ఈ నూనె తోడ్పడుతుంది.

**కురులకు..**

* ఈ ఎసెన్షియల్ ఆయిల్ వల్ల చర్మానికే కాదు.. కురులకు కూడా చక్కని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. చుండ్రుని నివారించడంతో పాటు జుట్టు రాలడాన్ని అరికట్టడంలోనూ ఇది ఉపకరిస్తుంది. అలాగే దీనిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉండడం వల్ల ఇవి కుదుళ్లలో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడతాయి. దీనికోసం ఈ నూనెను నేరుగా కాకుండా మనం ఉపయోగించే సాధారణ నూనె (కొబ్బరినూనె, బాదంనూనె..)లో కొన్ని చుక్కలు కలుపుకొని ఉపయోగించాలి.

**ఇతర ప్రయోజనాలు..**

* ఈ నూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కాబట్టి వాపు నుంచి ఉపశమనం పొందడానికి కూడా ఈ ఆయిల్‌ను ఉపయోగించచ్చు.
* పాదాల్లో పగుళ్లను తగ్గించడానికి కూడా ఇది బాగా ఉపకరిస్తుంది. దీనికోసం కొబ్బరినూనె లేదా ఆముదంలో రెండు చుక్కల పసుపు నూనె కలిపి ఆ మిశ్రమంతో రోజూ పాదాలను మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల తక్కువ సమయంలోనే పగుళ్లు తగ్గడంతో పాటు పాదాలు మృదువుగా మారతాయి.
* ఇందులో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడతాయి.
* కొన్ని రకాల మచ్చలను నివారించే సౌందర్యోత్పత్తుల్లో కూడా ఈ నూనెను వాడతారు.


**గమనిక:** పసుపు నూనె అత్యవసర నూనె. కాబట్టి దీన్ని నేరుగా చర్మానికి, కుదుళ్లకు అప్లై చేయకూడదు. కొబ్బరి, జొజోబా, ఆలివ్, రోజ్‌హిప్.. వంటి క్యారియర్ ఆయిల్స్‌లో ఈ నూనెను ఐదారు చుక్కలు కలుపుకొని ఉపయోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఎదురుకాకుండా జాగ్రత్తపడవచ్చు.

# రూబీ సీతాఫలం..!

**సపోటా పొడుగ్గా ఉంటే... వెలక్కాయ తియ్యతియ్యగా నోరూరిస్తే... సీతాఫలం గులాబీ రంగులో కనిపిస్తే... కాస్త ఆశ్చర్యమే కదూ. సరికొత్త ఆ వెరైటీ పండ్ల వివరాలేంటో తెలుసుకుందాం పదండి మరి!**



ఏడాదంతా ఎన్ని రకాల పండ్లు దొరికినా... సీతాఫలాల సీజన్‌కోసం కొంతమంది ప్రత్యేకంగా ఎదురుచూస్తుంటారు. పండు నిండా గింజలు ఉన్నా ఓపిగ్గా వాటిని తీసుకుంటూనే దాని తీపి గుజ్జును ఆస్వాదించేస్తుంటారు. పిల్లలైతే కమ్మటి ఈ పండును లొట్టలేసుకుంటూ తినేస్తారు. కొత్తగా ఈ సీతాఫలాల్లో కేకు రుచిలో, గులాబీఎరుపు రంగులో, రూబీ రెడ్ కస్టర్డ్ యాపిల్ వెరైటీ పండ్లూ దొరుకుతున్నాయి. చూడ్డానికి కంటికింపుగా ఉండటంతోపాటు తక్కువ గింజలతో ఉండే ఈ పండులో తియ్యదనమూ ఎక్కువేనట. అందుకే స్మూతీల తయారీలో, స్వీట్ల గార్నిషింగ్‌లోనూ దీన్ని వేస్తుంటారు. మామూలు సీతాఫలాలతో పోలిస్తే వ్యాధినిరోధక శక్తిని పెంచే గుణం వీటికి ఎక్కువగా



ఉంటుందట. జలుబూ, ఇతర వ్యాధుల నుంచి రక్షణ కోసం వీటిని తింటే సరి.

**తియ్యటి వెలక్కాయ!**

కాస్త వగరుగా, మరికాస్త పుల్లగా ఉండే వెలక్కాయ రుచి అందరికీ తెలిసిందే. అయితే ఫ్రూట్ సలాడ్, మిఠాయిల్లాంటివాటిల్లో ఈ పండును చేర్చుకోలేం. అంతసులువుగా దీన్ని తినలేం కూడా. కానీ ఈ థాయ్ వెలక్కాయని మాత్రం ఆ ఇబ్బంది లేకుండా సులువుగా తినొచ్చు. ఎందుకంటే మనసుని కట్టిపడేసే సువాసనతో ఉండే ఈ వెలక్కాయ జ్యూసీ జ్యూసీగా మెత్తటి గుజ్జుతో నోరూరిస్తుంది. అంతేకాదు, తియ్యగా ఉండటమే ఈ పండు అసలైన విశేషం. ఈ హైబ్రిడ్ రకాన్ని థాయ్‌లాండ్‌లో ఎక్కువగా సాగు చేస్తుంటారు. మన దగ్గరా ఈ కొత్త రకం వెలగ మొక్కలను పెంచుతున్నారు. చలికాలంలో వచ్చే వైరల్ ఇన్‌ఫెక్షన్లను దూరం చేసే ఈ పండుతో పచ్చడి పెడితే అద్భుతమైన రుచీ ఉంటుంది.. పోషకాలూ అందుతాయి.

**బనానా సపోటా!**

మామూలుగా సపోటా అనగానే గోధుమ రంగు తోలుతో గుండ్రంగా ఉండే పండే గుర్తుకొస్తుంది ఎవరికైనా. కానీ ఇక్కడున్న పండును కాస్త గమనించండి. చిన్న అరటి పండులా పొడుగ్గా కాస్త చిత్రంగా ఉంది కదూ. ఆ వింత రూపం వల్లే దీన్ని బనానా సపోటా అని పిలుస్తారు. ఈమధ్య నర్సరీల్లో, మిద్దె తోటల్లో ఈ బనానా సపోటా వెరైటీని ఎక్కువగా పెంచుతున్నారు. మెక్సికో, మధ్య అమెరికాకు చెందిన ఈ పండు ఒక్క ఆకృతిలోనే కాదు, రుచిలోనూ ప్రత్యేకమైందే. మిగిలిన సపోటాల కన్నా ఎంతో తియ్యగా చాక్లెట్‌లా ఉంటుందీ పండు. నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే ఈ బనానా సపోటాని మిల్క్‌షేక్స్, స్వీట్లూ, ఐస్‌క్రీమ్‌ల తయారీల్లో విరివిగా వాడుతుంటారు. సపోడిల్లాగానూ పిలిచే ఈ పండులో రక్తపోటుని అదుపుచేసే పొటాషియం పుష్కలంగా ఉంటుంది. అదొక్కటే కాదు మామూలు సపోటాతో పోలిస్తే దీనిద్వారా పీచు, విటమిన్ సి, ఐరన్, యాంటీఆక్సిడెంట్లలాంటి పోషకాలూ అధికంగా అందుతాయట.



# బంగారు నగలూ అద్దెకిస్తున్నారు..!

పెళ్లికి వెళ్లడానికి చక్కటి పట్టు లెహెంగా కావాలంటే అద్దెకి తెచ్చుకోవచ్చు. నయా లగ్జరీ కారునీ రెంట్‌కు తీసుకునే అవకాశమూ ఉంది. అంతేనా... మరి ఇప్పుడైతే బంగారు హారాల్నీ, డైమండ్ నెక్లెసుల్నీ కూడా అద్దెకు తెచ్చుకోవచ్చు. ఎక్కడో, ఏంటో ఆ వివరాల్లోకి వెళితే...







అమ్మాయినీ బంగారాన్నీ అస్సలు విడదీసి చూడలేం. పసిడి మెరుపులు అమ్మాయికి అందాన్ని తెచ్చిపెడతాయి. అతివ మెడలోకి చేరినప్పుడే బంగారం సొగసు మరింత పెరుగుతుంది. అందుకే పెళ్లీ, పేరంటాల్లో పట్టుచీరలు కట్టి మగువలందరూ ఎంత అందంగా ముస్తాబైనా చిన్నదో, పెద్దదో ఓ బంగారు నగ ఉండి తీరాల్సిందే అంటారు. ఎప్పటికప్పుడు నయా నగల మీద మనసు పారేసుకుంటారు. అమ్మమ్మల కాలం నుంచీ ఈ ట్రెండ్ బాగానే నడిచినా ఇప్పుడు మాత్రం దానికి చిన్న బ్రేక్ పడినట్టే. పెరిగిపోతున్న బంగారం ధరలు అమ్మాయిల మనసును కాస్త చిన్నబుచ్చుతున్నాయనే చెప్పాలి. మరి ఈ సమస్యకు పరిష్కారమే లేదా అంటే ‘కచ్చితంగా ఉంది’ అంటూ బంగారు నగల్ని అద్దెకిచ్చే నయా ట్రెండ్‌ని ఫాలో అవుతున్నాయి కొన్ని జ్యువెలరీ దుకాణాలు.




**ఏమేం ఉన్నాయ్?**

ప్రతి వేడుకకీ సరికొత్తగా తయారవ్వాలనుకునే ఈతరాన్ని దృష్టిలో పెట్టుకుని మార్కెట్లో కొన్ని సంస్థలు పార్టీవేర్ డ్రెస్సుల్నీ, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెలరీని రెంట్‌కి ఇవ్వడం మొదలుపెట్టాయి. వీటి సాయంతో తక్కువ ఖర్చుతోనే అనుకున్నట్టు తయారయ్యే వీలు ఉండటంతో ఈ ట్రెండ్ చాలావరకూ ఆకట్టుకుంటోంది. ఇప్పుడు ఇదే పద్ధతిని బంగారు దుకాణాలూ తీసుకొస్తున్నాయి. కర్ణాటకకు చెందిన శ్రీస్టార్ గోల్డ్ కంపెనీలో బంగారు నగల్ని కొనుక్కోవడం, అమ్ముకోవడమే కాదు... కావాలంటే రెంట్‌కి కూడా తీసుకోవచ్చు. ‘వి గివ్ గోల్డ్ ఆన్ రెంట్’ పేరుతో ప్రత్యేకమైన సర్వీస్‌ను అందిస్తున్నారు ఇందులో. చెన్నై, హైదరాబాద్ నగరాల్లోనూ ఈ సంస్థ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఒక రోజు నుంచి వారం రోజుల వరకూ నగల్ని అద్దెకి తీసుకోవచ్చు. అయితే దానికి కొన్ని కచ్చితమైన నిబంధనలు ఉన్నాయి. తీసుకోవాలనుకున్నవాళ్లకు సొంత ఇల్లు ఉండాలి. ఐడీ ప్రూఫ్, చెక్ లాంటివన్నీ ఇవ్వాలి. గడువు తర్వాత నగను భద్రంగా తెచ్చి అప్పగించాల్సి ఉంటుంది. నగ విలువను బట్టీ, తీసుకునే రోజుల్ని బట్టీ ఇంత అని అద్దె వసూలు చేస్తారు.

ముంబయికి చెందిన ఈవ్స్24 వాళ్లు కూడా విలువైన ఆభరణాల్ని అద్దెకిస్తున్నారు. వజ్రాలూ, కెంపులూ, పచ్చలతో తీర్చిదిద్దిన నగలెన్నో ఉంటాయి వీళ్ల దగ్గర. ప్రత్యేకంగా మెంబర్‌షిప్ కార్డులు కూడా ఇస్తారు. మూడు రోజులకు నగ మొత్తం విలువలో మూడు నుంచి నాలుగు శాతం వరకూ అద్దె వసూలు చేస్తారట. లక్షల విలువైన నగలు ఎవరికంటే వాళ్లకు అలా ఇచ్చేయరు కదా. అందుకే నగ ధరను బట్టి కొంత డబ్బు కూడా డిపాజిట్ చేయించుకుని, వివరాలన్నీ చెక్ చేశాకే రెంట్‌కి ఇస్తుంటారు.

పెరిగిపోతున్న బంగారం ధరల దృష్ట్యా కొత్తగా వస్తున్న ఈ జ్యువెలరీ రెంట్ ట్రెండ్ అందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందనే చెప్పాలి. ‘అబ్బ, అన్ని వేడుకలకీ అవే నగలు వేసుకోవాలా’ అని ఆలోచించే మహిళలకీ, ‘బంగారు ఆభరణాలు ఇంకేం కొంటాంలే’ అనుకునే ఆడవాళ్లకీ ఈ విధానం ఎంతో నచ్చుతుంది. ఒకటో రెండో కాకుండా అన్ని జ్యువెలరీ దుకాణాలూ ఇలాంటి సదుపాయాన్ని తీసుకొస్తే ఎంతో బాగుంటుంది కదా!



# 'మోగ్లీ' దర్శకుడి ఆవేదన.. సాయి దుర్గాతేజ్ సపోర్ట్

బాలకృష్ణ 'అఖండ 2' కొత్త విడుదల తేదీపై ఇంకా స్పష్టత రాకపోవడంతో చిన్న చిత్రాల రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. ఒకవేళ 'అఖండ 2' డిసెంబరు 12న బాక్సాఫీసు ముందుకు వస్తే.. ఆ రోజు విడుదలయ్యేందుకు సిద్ధమైన పలు సినిమాలు వాయిదా పడే అవకాశాలున్నాయి. తన కొత్త చిత్రం 'మోగ్లీ'పై దర్శకుడు సందీప్ రాజ్ పెట్టిన పోస్టు దానికి నిదర్శనమనిపిస్తోంది. తాను తెరకెక్కించిన తొలి సినిమా 'కలర్ ఫోటో' విషయంలోనూ ఇలాంటి పరిణామాలే ఎదురైనట్టు తెలిపారు. సందీప్ ట్వీట్‌పై నటుడు సాయి దుర్గాతేజ్, నిర్మాత ఎస్కేఎన్ తదితరులు స్పందించారు.

"సందీప్.. మీ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఊహించని విధంగా దక్కుతుంది. ధైర్యంగా ఉండండి. మీ విషయంలో మీరు గర్వపడండి. చివరకు సినిమా గెలుస్తుంది" అని సాయి దుర్గాతేజ్ భరోసా ఇచ్చారు. "డియర్ సందీప్.. జాతీయ అవార్డు చిత్రం 'కలర్ ఫోటో'లో మీరు





ఒక భాగం. ఈ అడ్డంకులన్నీ తాత్కాలికం. దిగులు పడొద్దు. మీ కష్టాన్ని ప్రేక్షకులు గుర్తిస్తారు, మద్దతు ఇస్తారు. ఆల్ ది బెస్ట్" అని ఎస్కేఎన్ పేర్కొన్నారు.

**ఇంతకీ సందీప్ రాజ్ ఏమన్నారంటే?**

"కలర్ ఫోటో', 'మోగ్లీ'కి నా కన్నా వేరే దర్శకుడు అర్హుడని అనుకుంటున్నా. సినిమాపై ఎంతో ప్యాషన్ ఉన్న వ్యక్తులు వీటిలో భాగమయ్యారు. ఈ రెండు సినిమాలకు సంబంధించి రెండు కామన్ పాయింట్స్ ఏంటంటే.. 1. అంతా సవ్యంగానే జరుగుతోందని అనుకుంటే.. విడుదల విషయంలో దురదృష్టం ఎదురవడం. 2. నేను. నాదే 'బ్యాడ్‌లక్' అనుకుంటున్నా. 'డైరెక్టెడ్ బై సందీప్‌రాజ్' అని వెండితెరపై నా పేరు చూసుకోవాలన్న కల రోజు రోజుకూ కష్టతరమవుతోంది. సిల్వర్‌స్క్రీన్ నన్ను ద్వేషిస్తుందేమో. రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, డీవోపీ మారుతి, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ.. ఇలా అంకిత భావం ఉన్న ఎంతోమంది కష్టంతో 'మోగ్లీ' రూపొందింది. వారి కోసమైనా ఈ సినిమా విషయంలో మంచి జరగాలని ఆశిస్తున్నా" అని అన్నారు. రోషన్ కనకాల హీరోగా సందీప్ తెరకెక్కించిన ఈ సినిమా డిసెంబరు 12న విడుదలకు సిద్ధమైంది. తాజా పరిణామాల నేపథ్యంలో పోస్ట్‌పోన్ అయ్యే అవకాశాలున్నట్టు ప్రచారం జరుగుతోంది. సందీప్ తొలి సినిమా 'కలర్ ఫోటో'.. లాక్‌డౌన్ కారణంగా నేరుగా ఓటీటీలోనే విడుదల కావడం గమనార్హం.




# సంక్రాంతికి శర్వానంద్ మూవీ..

## 'రిలీజ్ టైమ్' ఫిక్స్.. ఎప్పుడంటే?

ఎప్పటిలానే 2026 సంక్రాంతికి బాక్సాఫీసు వద్ద ఆసక్తికర పోటీ ఉండబోతోంది. ముగ్గుల పండగకు వినోదం పంచేందుకు అగ్ర హీరోల సినిమాలతో పాటు చిన్న చిత్రాలూ విడుదలకు సిద్ధమవుతున్నాయి. వాటిలో ఒకటి 'నారీ నారీ నడుమ మురారి'. శర్వానంద్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదల తేదీని నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ తాజాగా ప్రకటించింది. తేదీతోపాటు ఏ సమయానికి విడుదల చేయనున్నారో కూడా చెప్పారు మేకర్స్. జనవరి 14న సాయంత్రం 5:49 గంటలకు రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. అంటే.. మార్నింగ్, మ్యాట్నీలకు బదులు ఫస్ట్ షోతో జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. సాధారణంగా ఫస్ట్ షో సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుంది. సెంటిమెంట్‌తో 11 నిమిషాల ముందు ప్రదర్శితం చేయనున్నట్టు సమాచారం.

# జపాన్‌లో భూకంపం.. ప్రభాస్ సేఫ్ అని క్లారిటీ ఇచ్చిన దర్శకుడు



ప్రస్తుతం ప్రభాస్ జపాన్‌లో ఉన్న విషయం తెలిసిందే. అయితే, తాజాగా జపాన్ ఉత్తర తీరంలో భారీ భూకంపం సంభవించడంతో ఆయన అభిమానులు ఆందోళన చెందుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. వారికి దర్శకుడు మారుతి రిప్లై ఇచ్చారు. ప్రభాస్ క్షేమంగా ఉన్నారని తెలిపారు. 'జపాన్‌లో భూకంపం వచ్చింది. సునామీ హెచ్చరికలు జారీ చేశారు. మా హీరో ఎక్కడ ఉన్నాడు. ఈరోజు సాయంత్రం రిటర్న్ అవుతాడా?' అని ఓ అభిమాని మారుతిని అడుగుతూ పోస్ట్ పెట్టాడు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'ప్రభాస్‌తో ఇప్పుడే మాట్లాడాను. భూకంపం వచ్చిన ప్రాంతంలో ఆయన లేరు. ఆయన క్షేమంగా ఉన్నారు. ఆందోళన చెందకండి' అని రిప్లై మారుతి పెట్టారు. దీంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. 'బాహుబలి: ది ఎపిక్' డిసెంబర్ 12న జపాన్‌లో విడుదల కానున్న సందర్భంగా ప్రచారంలో భాగంగా ప్రభాస్ అక్కడికి వెళ్లారు. అక్కడి అభిమానులతో కలిసి సందడి చేస్తున్నారు. ఇక మరోవైపు మారుతిప్రభాస్ కాంబోలో రానున్న 'ది రాజాసాబ్' ప్రచార పనులను షురూ చేసింది. ఈ మూవీ జనవరి 9న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దీనిలోని రెండో పాటను త్వరలోనే రిలీజ్ చేయనున్నట్లు సమాచారం.

# అందుకు నా వంతు కృషి చేస్తా : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో చిరంజీవి



హైదరాబాద్: వినోద రంగం విషయంలో.. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూసేలా తన వంతు కృషి చేస్తానని ప్రముఖ నటుడు చిరంజీవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సినిమారంగానికి విజ్ఞప్తి చేశారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ముగింపు వేడుకలో మాట్లాడారు.


# సినిమా

## హీరో రాజశేఖర్‌కు గాయాలు

సినీ హీరో రాజశేఖర్ మూవీ షూటింగ్‌లో గాయపడ్డారు. గత నెల 25న కొత్త సినిమా సెట్స్‌లో చిత్రీకరణ జరుగుతుండగా ప్రమాదానికి గురయ్యారు. మేడ్చల్ దగ్గరలో యాక్షన్ సీక్వెన్స్‌లో పాల్గొన్న ఆయన కాలికి గాయలయ్యాయి. తన కుడి కాలి మడమ దగ్గర గాయమయినట్లు తెలిసింది. అయితే, వెంటనే రాజశేఖర్‌ను ఆసుపత్రికి తరలించి శస్త్రచికిత్స చేయించినట్లు తన సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలోనే శస్త్ర చికిత్స విజయవంతమైందని సినీ యూనిట్ వెల్లడించింది. రాజశేఖర్ కొన్ని నెలలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రస్తుతం ఆయన తమిళ రీమేక్ మూవీ 'లబ్బర్ పందు'లో నటి



స్తున్నారనే విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్‌లో భాగంగానే రాజశేఖర్ గాయపడినట్టు సమాచారం.




# మహావతార్‌లో దీపిక?

వికీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'మహావతార్'... ఋషి పరశురామ కథను ఆధారంగా చేసుకున్న చిత్రం. పరశురామకు ఎదురుగా ఉండే మహిళా పాత్రకు గ్లామర్‌తో పాటు భావోద్వేగ తీవ్రతను తీసుకువచ్చే నటి కావాలి. ఆ స్పేస్‌లో దీపిక స్ట్రాంగ్ కాంటెండర్. చర్చలు ప్రారంభమయ్యాయి కానీ ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. స్టూడియో పరిశీలిస్తున్న టాప్ నేమ్స్‌లో ఆమె ఒకరు . మహిళ పాత్రకు కథలో సమాన ప్రాధాన్యం ఉండాలని దర్శకుడు అమర్ కౌశిక్ మొదటి రోజు నుంచే స్పష్టంగా చెప్పారని సమాచారం. ఈ సినిమా నిర్మిస్తున్న మద్దక్ ఫిలింస్ ఆఫీస్ బయట ఇటీవల దీపిక పదుకొనే కనిపించడంతో ఊహాగానాలు మొదలయ్యాయి. దీపిక ప్రాజెక్టులో చేరితే, ఇది విక్కీ-దీపికల తొలి కలయిక అవుతుంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.






# నరసింహాకు సీక్వెల్

సూపర్‌స్టార్‌రజనీకాంత్‌నటించిన సూపర్‌హిట్ మూవీస్‌ల్లో నరసింహా ఒకటి. అందులో ఆయన వాడిన నా దారి రహదారి డైలాగ్‌చాలా పాపులర్ అయింది. రమ్యకృష్ణ, సౌందర్య హీరోయిన్లుగా నటించారు. డిసెంబరు 12న సూపర్ స్టార్ 75 ఏండ్లు పూర్తి చేసుకోనున్నాడు. ఈ సందర్భంగా ఆయన సూపర్‌హిట్ మూవీ నరసింహను రీ రిలీజ్‌చేస్తున్నారు. ఈ రీ రిలీజ్ ప్రచారంలో భాగంగా రజనీకాంత్‌ప్రత్యేక వీడియో విడుదల చేశారు. అందులో ఈ చిత్రానికి సీక్వెల్‌ను ప్రకటించారు. ఈ విషయాన్ని సూపర్ స్టార్ రజనీకాంత్ అధికారికంగా ప్రకటించాడు. టైటిల్ కూడా వెల్లడించడంతో అభిమానులు సంబర పడుతున్నారు. చాలా సినిమాలు రెండు భాగాలుగా వస్తున్నాయని చెప్పిన ఆయన ఇంత సూపర్ హిట్ అయిన మూవీని ఎందుకు సీక్వెల్‌గా తీయకూడదనే ఆలోచన వచ్చినట్లు చెప్పారు. నరసింహ మూవీలో రమ్యకృష్ణనటించిన పాత్ర నీలాంబరి గురించి తెలిసిందే. ఇప్పుడా పేరుతోనే నరసింహ రెండో భాగం తీయనున్నట్లు ప్రకటించాడు రజనీ. ప్రస్తుతం ఈ స్టోరీపై చర్చ నడుస్తోందని చెప్పారు. అయితే ఈ సినిమాలో నీలాంబరి పాత్ర కోసం మొదట ఐశ్వర్యరాయ్‌ని సంప్రదించారట. ఆమె ఇంట్రెస్ట్‌గా లేకపోవడంతో శ్రీదేవి, మాధురీ దీక్షిత్ పేర్లు కూడా పరిశీలించి చివరకు రమ్యకృష్ణ అయితేనే న్యాయం చేయగలదని ఆమెనే ఎంపిక చేసినట్లు చెప్పాడు.





## తెలంగాణకు
# రూ.71 వేల కోట్ల రుణ సేకరణకు అనుమతి

దిల్లీ, డిసెంబర్ 09 (భారత శక్తి): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.71 వేల కోట్ల రుణ సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి తెలిపారు. రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు ఆయన ఈమేరకు సమాధానం ఇచ్చారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్'కి సేకరించే ఆర్థిక వనరులను ఎఫ్ఆర్‌బీఎం చట్టం నుంచి మినహాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 9న కేంద్రానికి లేఖ రాసినట్లు చెప్పారు. అయితే.. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా అన్ని ప్రభుత్వాలకూ ఒకే కొలమానాన్ని వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక సంఘం నిర్దేశించిన ఆర్థిక పరిమితులకు లోబడే రాష్ట్ర ప్రభుత్వాలకు రుణ సేకరణకు అనుమతిస్తుందని చెప్పారు. దాన్ని అనుసరించే ఈ ఏడాది రూ.71 వేల కోట్లకు అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు. అంతకుమించి రుణపరిమితిలో మినహాయింపునిచ్చే ప్రతిపాదనేదీ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టం చేశారు.

## చంపాపేట్ లో ఘనంగా
# విజయ్ దివాస్ వేడుకలు నిర్వహించిన గండికోట శ్రీనాథ్



ఎల్బీనగర్, డిసెంబర్ 09 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని చంపాపేట డివిజన్ భారాస పార్టీ యువ నాయకులు గండికోట శ్రీనాథ్ అన్నారు. ఈ రోజు ఆదర్శ నాయకుడు కేసీఆర్ సేవా స్ఫూర్తిని అనుసరించి,చంపాపేట రెడ్డి కాలనీ నందు ఉన్న దివ్యాంగుల కేంద్రంలో దివ్యాంగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు.కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని గుర్తుచేశారు. నవంబర్ 29న 'దీక్షా దివాస్'ను విజయవంతం చేసినట్లే,కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా 'విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకుంటున్నాము అని అన్నారు. డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చింది.అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ,ఆనాడు కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ,ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మళ్ళీ భారాస ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మనీష్, యశ్వంత్, కోమల్,భాను,సాయి,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ఒప్పందాలు..
# ముగిసిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్

**హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో రికార్డు స్థాయిలో ఒప్పందాలు కుదిరాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలు సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. రెండు రోజుల్లో కలిపి వివిధ కంపెనీలు, పరిశ్రమలు రూ.5.75 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమిట్ మంగళవారం ముగిసింది.**





















# స్క్రబ్ టైఫస్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్... కట్టడికి సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

అమరావతి, డిసెంబర్ 09 (భారత శక్తి): రాష్ట్రంలో ఆందోళన కలిగిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధి నియంత్రణకు, దానిపై సమగ్ర అధ్యయనం చేసేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అపరిశుభ్రతే అనేక వ్యాధులకు మూలకారణమని, ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత చైతన్యం తీసుకురావడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి తీవ్రతపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,592 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయని, అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నాయని తెలిపారు. అయితే, ఈ వ్యాధి కారణంగానే మరణాలు సంభవించినట్లు ఇప్పటివరకు ఎక్కడా నిర్ధారణ కాలేదని అధికారులు స్పష్టం చేశారు. అనుమానిత మరణాలుగా నమోదైన 9 కేసులను పరిశీలించగా, ఇతర ఆరోగ్య సమస్యలు, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగానే వారు మరణించినట్లు తేలిందని వివరించారు. స్క్రబ్ టైఫస్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేసుల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ 8వ స్థానంలో ఉందని, తమిళనాడు, ఒడిశాలలో ఏకంగా 7 వేలకు పైగా కేసులు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నివేదికపై స్పందించిన ముఖ్యమంత్రి, స్క్రబ్ టైఫస్‌ను తేలికగా తీసుకోవద్దని హెచ్చరించారు. తక్షణమే జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి, వ్యాధి వ్యాప్తికి గల కారణాలను విశ్లేషించి, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఆ నివేదిక ఆధారంగా పటిష్ఠమైన కార్యాచరణ అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు.

**సీజనల్ వ్యాధులు 48 శాతం తగ్గుముఖం**

గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని అధికారులు సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన ముందస్తు జాగ్రత్త చర్యలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కారణాలతో మొత్తం సీజనల్ వ్యాధులు 48 శాతం తగ్గాయని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ కేసులు 56 శాతం, చికున్‌గున్యా 46.5 శాతం, మలేరియా 11 శాతం మేర తగ్గాయని వివరించారు. పరిశుభ్రతను పెంచడం ద్వారా సీజనల్ వ్యాధులను సున్నా స్థాయికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించారు. సమాజంలో అతిపెద్ద జబ్బు అపరిశుభ్రతేనని, దానిపై యుద్ధం ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, కమిషనర్ వీరపాండ్యన్, ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవో దినేష్ కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ గిరీశా తదితరులు పాల్గొన్నారు.

## అక్కడకు వెళ్లవద్దు: అయ్యప్ప భక్తులకు కేరళ అటవీ అధికారుల కీలక సూచన

కేరళ, డిసెంబర్ 09 (భారత శక్తి): శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లే స్వాములు, భక్తులకు కేరళ అటవీ శాఖ అధికారులు ముఖ్యమైన సూచనలు చేశారు. వన్యప్రాణుల దాడులు, ప్రమాదాలు తరుచుగా జరుగుతున్నందున ఆలయం సమీపంలోని ఉరల్‌కుళి జలపాతాన్ని సందర్శించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు, ఆ ప్రాంతంలోని భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల భద్రత దృష్ట్యా సన్నిధానం స్పెషల్ డ్యూటీ రేంజ్ ఆఫీసర్ అరవింద్ బాలకృష్ణన్ ఈ సూచనలు జారీ చేశారు. అయ్యప్ప సన్నిధానానికి అటవీ మార్గం గుండా వెళ్లే కొందరు భక్తులు ఉరల్‌కుళి జలపాతం వద్ద స్నానం చేసి స్వామిని దర్శించుకోవడానికి వెళుతున్నారని బాలకృష్ణన్ తెలిపారు. పండితవాళనికి సుమారు 400 మీటర్ల దూరంలో ఉన్న ఈ జలపాతం వద్ద ఇటీవల తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం ఈ ప్రాంతంలోకి ప్రవేశం పూర్తిగా నిషేధించబడిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తూ ఉంటుందని, ముఖ్యంగా సాయంత్రం వేళల్లో ఈ జలపాతానికి దూరంగా ఉండాలని భక్తులకు సూచించారు. జలపాతానికి వెళ్లే మార్గం జారే స్వభావం కలిగి ఉండటం వల్ల తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కాబట్టి, శబరిమల వచ్చే భక్తులు ఈ ఆదేశాలను తప్పకుండా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## భారత్‌లో మైక్రోసాఫ్ట్ అత్యంత భారీ పెట్టుబడి... సత్య నాదెళ్ల కీలక ప్రకటన

ఢిల్లీ, డిసెంబర్ 09 (భారత శక్తి): ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారత్‌లో అత్యంత భారీ పెట్టుబడికి సిద్ధమైంది. దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాన్ని బలోపేతం చేసేందుకు ఏకంగా రూ.1.5 లక్షల కోట్లు (17.5 బిలియన్ డాలర్లు) పెట్టుబడిగా పెట్టనున్నట్లు ప్రకటించింది. మంగళవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల సమావేశమైన అనంతరం ఈ కీలక ప్రకటన వెలువడింది. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెడుతున్న అతిపెద్ద పెట్టుబడి ఇదేనని సత్య నాదెళ్ల తెలిపారు. రానున్న నాలుగేళ్లలో (20262029) ఈ నిధులను వెచ్చించనున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ పెట్టుబడి ద్వారా భారత్‌లో ఏఐకి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల అభివృద్ధి, సామర్థ్యాల పెంపునకు కృషి చేస్తామని ఆయన వివరించారు. ఈ సమావేశంపై సత్య నాదెళ్ల ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "భారత్ ఏఐ అవకాశాలపై ప్రధాని మోదీతో స్ఫూర్తిదాయకమైన చర్చ జరిగింది. దేశ ఆశయాలకు మద్దతుగా ఈ పెట్టుబడి పెడుతున్నాం" అని పేర్కొన్నారు. ఈ ప్రకటనపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. "ఏఐ విషయంలో ప్రపంచం భారత్ వైపు ఆశాభావంతో చూస్తోంది. సత్య నాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగింది. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడికి భారత్‌ను ఎంచుకోవడం సంతోషకరం" అని మోదీ తన పోస్ట్‌లో తెలిపారు. దేశ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ఏఐ శక్తిని సృజనాత్మకంగా వినియోగించుకుంటుందన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. ఇప్పటికే భారత్‌లో హైదరాబాద్, పుణే వంటి నగరాల్లో బలమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైక్రోసాఫ్ట్ తాజా పెట్టుబడి... దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, స్టార్టప్‌లకు భారీ ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## రేవంత్ రెడ్డి లక్ష్యాలు విన్నాక ఛైర్మన్ పదవిని తిరస్కరించలేకపోయా

హైదరాబాద్, డిసెంబర్ 09 (భారత శక్తి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యాలు, విజన్‌ను విన్న తర్వాత స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలనే ఆయన విజ్ఞప్తిని తిరస్కరించలేకపోయానని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అన్నారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, సినీ నటుడు చిరంజీవి, ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ, దీర్ఘకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్‌ను రూపొందించారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు ఆయన అభినందనలు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని ముఖ్యమంత్రి తనను అడిగారని గుర్తు చేసుకున్నారు. అప్పటికే టెక్ మహీంద్రా యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నందున కుదరదని చెప్పానని, కానీ ఆయన విజన్ విన్నాక అంగీకరించినట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశానని, ప్రజలనే కేంద్రంగా చేసుకుని దీనిని రూపొందించారని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం గొప్ప అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. దేశంలోనే వృద్ధి రేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉందని, నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉందని అన్నారు. దేశంలోనే వృద్ధి రేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సుబ్బారావు వెల్లడించారు. ప్రతి సంవత్సరం 89 శాతం వృద్ధి సాధిస్తే తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదని అన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ నమూనాను తెలంగాణ ప్రభుత్వం ఎంచుకుందని గుర్తు చేశారు. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదని, అన్‌బీటబుల్ కూడా అని పేర్కొన్నారు.

## పాక్‌లో చెక్‌పోస్ట్‌పై ఉగ్రదాడి.. ఆరుగురు సైనికులు మృతి

పాకిస్థాన్, డిసెంబర్ 09 : పాకిస్థాన్‌లోని వాయవ్య ప్రాంతంలో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం జిల్లాలో ఉన్న ఓ సెక్యూరిటీ చెక్‌పోస్ట్‌పై సాయుధుల బృందం దాడి చేసింది. నిన్న రాత్రి జరిగిన ఈ ఘటనలో ఆరుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురు గాయపడ్డారు. భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు జరిగాయని స్థానిక అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు కూడా హతమయ్యారని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు పాకిస్థాన్ తాలిబన్ (టీటీపీ) ప్రకటించింది. గత కొన్నేళ్లుగా పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో టీటీపీ దాడులు పెరిగాయి. వీరికి ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను కాబూల్ ఖండిస్తోంది. ఇది పాకిస్థాన్ అంతర్గత భద్రతా సమస్య అని స్పష్టం చేస్తోంది. ఇటీవలే ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఖతార్, టర్కీ, సౌదీ అరేబియా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు చల్లారడం లేదు. తరచూ కాల్పుల ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఆఫ్ఘన్ శరణార్థులను పాకిస్థాన్ బలవంతంగా వెనక్కి పంపడం కూడా ఈ ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోస్తోంది.

## చిరంజీవి, జెనీలియా సహా సినీ ప్రముఖులతో సీఎం భేటీ

హైదరాబాద్, డిసెంబర్ 09 (భారత శక్తి): 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినీ ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సినీ ప్రముఖులు చిరంజీవి, జెనీలియా, అమల, ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, సురేశ్ బాబు, దిల్ రాజు, పలువురు తెలుగు, హిందీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. స్క్రిప్ట్‌తో వచ్చి సినిమాలు పూర్తి చేసుకొని వెళ్లండి అని వారికి సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోల ఏర్పాటుకు సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా పరిశ్రమ అవకాశాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని సినీ ప్రముఖులకు ముఖ్యమంత్రి సూచించారు. కాగా, అంతకుముందు సినీ నటుడు చిరంజీవి ఆయనను కలిశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు.. తెలంగాణలో స్కూళ్లకు 6 రోజుల సెలవు

హైదరాబాద్, డిసెంబర్ 09 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుండటంతో, ప్రభుత్వం పలు దఫాలుగా సెలవులు ప్రకటించింది. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సుమారు ఆరు రోజుల పాటు విరామం దొరకనుంది. తొలి విడత పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల కోసం డిసెంబర్ 10, 11 తేదీల్లో పాఠశాలలకు సెలవులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 13, 14 తేదీల్లో జరగనుండగా, ఆ రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో అవి సాధారణ సెలవులుగా కలిసివచ్చాయి. అనంతరం మూడో విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 16, 17 తేదీల్లో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు కార్మికులకు సైతం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## తిరుమలలో ఏఐ టెక్నాలజీ.. శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం



తిరుమల, డిసెంబర్ 09 (భారత శక్తి): శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలే బ్రహ్మోత్సవాల సందర్భంగా సీఎం చంద్రబాబు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఏ కంపార్ట్‌మెంట్‌లో భక్తులు ఎంతసేపటి నుంచి వేచి ఉన్నారనే వివరాలను ఏఐ టెక్నాలజీతో గుర్తిస్తారు. ఎక్కువసేపు నిరీక్షిస్తున్న వారికి ప్రాధాన్యతనిచ్చి, వారిని త్వరగా దర్శనానికి పంపేలా చర్యలు తీసుకుంటారని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో మురళీకృష్ణ వివరించారు. భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి దర్శనం పూర్తయ్యే వరకు పూర్తి సమాచారం డాష్‌బోర్డులో కనిపిస్తుంది. దర్శనమే కాకుండా, అన్నప్రసాదాల వితరణను కూడా ఈ కేంద్రం సమర్థవంతంగా నిర్వహిస్తుంది. ఎంతమంది భక్తులకు అన్నప్రసాదం అందించారు, ఇంకా ఎంతమందికి అవసరం అనే వివరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుంది. భద్రతను పెంచేందుకు 250 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను (FRC) కొనుగోలు చేయనున్నారు. నేర చరిత్ర ఉన్నవారి డేటాను దీనికి అనుసంధానం చేసి, అనుమానితులను సులువుగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే తిరుమలకు వచ్చే వాహనాల సమాచారాన్ని పర్యవేక్షిస్తూ, కాలుష్య నియంత్రణకు పాత వాహనాలను నిలిపివేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.30 కోట్లకు చేరుతుందని అంచనా. ఏడుగురు దాతలు ఈ కేంద్రం నిర్మాణానికి సహకారం అందించారు. ఏడాది పాటు దీని నిర్వహణ బాధ్యతలను కూడా వారే చూసుకోనున్నారు. మొత్తం మీద భక్తులకు ఈ ఆధునిక సాంకేతికతతో తిరుమలలో పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

## రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 09 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈ విగ్రహాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ లో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఈ విగ్రహాలను రేవంత్ వర్చువల్ గా ఆవిష్కరించారు. ఇందుకోసం ప్రభుత్వం మొత్తం రూ. 5.80 కోట్లు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సంప్రదాయ పల్లెటూరి మహిళా రైతు రూపంలో తీర్చిదిద్దారు. పసుపుపచ్చ అంచుతో కూడిన ఆకుపచ్చ చీర, నుదుటన ఎర్రని బొట్టు, కాళ్లకు కడియాలు, ముక్కుపుడక, మట్టి గాజులు, గుండు పూసల హారంతో అలంకరించారు. ఎడమ చేతిలో మొక్కజొన్న, గోధుమ, సజ్జ కంకులు పట్టుకుని చిరునవ్వుతో కనిపించేలా విగ్రహాన్ని రూపొందించారు. భూమి నుంచి మొత్తం 18 అడుగుల ఎత్తులో (12 అడుగుల విగ్రహం, 6 అడుగుల దిమ్మె) ఈ విగ్రహం ఉండనుంది. ఒక్కో విగ్రహం తయారీకి సుమారు రూ.17.50 లక్షలు ఖర్చు చేశారు. డిసెంబర్ 9వ తేదీని "తెలంగాణ తల్లి దినోత్సవం"గా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే నేడు విగ్రహాలను ఆవిష్కరించారు.

# జర్నలిస్టుల సమస్యలు నెలాఖరుగా పరిష్కరించకపోతే...

* రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్రలు
* టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య
* ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా మహాసభ




కుత్బుల్లాపూర్/మేడ్చల్, డిసెంబర్ 09 (భారత శక్తి): జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర" నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్‌మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరేషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంత మంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘం అధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నారని, ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ఠ పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో కన్వీనర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ, మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## సోనియమ్మ జన్మదిన వేడుకలు

హైదరాబాద్, డిసెంబర్ 09 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దశాబ్ద కాలంగా ఉన్న తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత సోనియా గాంధీకే దక్కిందని అన్నారు. త్యాగానికి మారుపేరు సోనియా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ ఎల్మేటి అమరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, క్యారగరి శ్రీధర్, బొల్లపల్లి కుమార్, అమృత నాయుడు, టేకుల సుధాకర్ రెడ్డి, సూర్ణగంటి విజయ్, గిరి ముదిరాజ్, ధనేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9, 2009
# చారిత్రక ప్రకటన కాంగ్రెస్ పార్టీ ఘనత...

* డా. మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ నాయకత్వ పటిమ..
* కొనియాడిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి...



హైదరాబాద్, డిసెంబర్ 09 (భారత శక్తి): ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, నేటికి సరిగ్గా పదహారేళ్ల క్రితం 2009 డిసెంబర్ 9న, నాటి కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు చేసిన చారిత్రక ప్రకటనను ఈ రోజున యావత్ తెలంగాణ ప్రజలు గర్వంతో, కృతజ్ఞతాభావంతో స్మరించుకుంటున్నారని తెలిపారు.ఈ చారిత్రక నిర్ణయం వెనుక నాటి యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ దృఢమైన, ధైర్యశాలి నాయకత్వం, ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ సమర్థవంతమైన పాలనా దక్షత కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల వేదన, ఆకాంక్షలను లోతుగా అవగాహన చేసుకున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో ఎటువంటి కాలయాపనకు తావులేకుండా వేగంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ చరిత్ర, ప్రాంతీయ అసమానతలపై ఆమెకు ఉన్న లోతైన అవగాహనతో పాటు, రాష్ట్ర విభజన ప్రజాస్వామ్యబద్ధంగా చేయాల్సిన చారిత్రక బాధ్యత అన్న నిబద్ధత వల్లే ఈ కీలక నిర్ణయం సాధ్యమైందన్నారు.నాటి ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ ఈ సున్నితమైన అంశాన్ని న్యాయపరంగా, పరిపాలనాపరంగా పరిష్కరించేందుకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, కేంద్ర మంత్రివర్గం ద్వారా అవసరమైన చర్యలకు పునాది వేశారని వివరించారు. కేంద్ర హోంమంత్రి పి.చిదంబరం చేసిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది అనే ప్రకటన యావత్ తెలంగాణలో ఆనందోత్సాహాలను నింపిందని పేర్కొన్నారు.డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినాన ఈ ప్రకటన వెలువడటం, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అందించిన చారిత్రక బహుమతిగా చరిత్రలో నిలిచిపోయిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి మూల కారణమైన కాంగ్రెస్ పార్టీకి, డా. మన్మోహన్ సింగ్ కి, ముఖ్యంగా ధైర్యశాలి నాయకురాలు సోనియా గాంధీకి తెలంగాణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ..

మీర్ పేట్, డిసెంబర్ 09 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ పరిధిలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ దగ్గర బాకు జానయ్య గురు స్వామి నివాసంలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు..

# చెరువుల రూపురేఖలు మారుస్తాం

* సైదాబాద్లో ఎర్రకుంటను అభివృద్ధి చేస్తాం
* రామంతాపూర్ చిన్నచెరువును ఆహ్లాదంగా మారుస్తాం
* ప్రభుత్వానికి నివేదించి పనులు ప్రారంభిస్తామన్నహైడ్రా కమిషనర్



హైదరాబాద్, డిసెంబర్ 09 (భారత శక్తి): నగరంలోచెరువులపరిరక్షణతోపాటు..,అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. చెరువులకు పట్టిన మురుగును వదిలించడంతో పాటు.. ఆ పరిసరాలు ఆహ్లాదకరంగా మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమని.. ఆ దిశగా హైడ్రా పూర్తి స్థాయిలో పని చేస్తోందన్నారు.నగరంలో చెరువుల కబ్జాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సైదాబాద్లోని ఎర్రకుంట చెరువుతో పాటు.. రామంతాపూర్లోని చిన్న చెరువును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నగరంలో చెరువులు కబ్జా కాకుండా ఫెన్సింగ్ వేయడంతో పాటు.. వాటి రూపురేఖలను మార్చుతామన్నారు. హైడ్రా తొలివిడతా చేపట్టిన 6 చెరువుల పునరుద్ధరణలో ఇప్పటికే బతుకమ్మకుంటను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని చెప్పారు. మరో 5 చెరువులు త్వరలోనే ప్రారంభానికి సిద్ధమౌతున్నాయని అన్నారు. అదే మాదిరి సైదాబాద్లోని ఎర్రకుంట చెరువును కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. 6 ఎకరాలకు పైగా ఉన్న చెరువుకు హైడ్రాలిక్ ఫ్యూచర్స్ అన్నీ ఉన్నాయని అన్నారు. కొంతమంది ఈ చెరువు తమదిగా చెబుతున్నారని.. సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ ఆర్ ఎస్ సీ(నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) మ్యాప్లు, శాటిలైట్ చిత్రాలు, గ్రామ రికార్డులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎక్కడా ఎలాంటి వివాదానికి ఆస్కారం లేకుండా..పారదర్శకంగా చెరువుల అభివృధిని చేపడుతున్నామన్నారు. ఎర్రకుంట అభివృద్ధితో పరిసరాలన్నీ ఎంతో ఆహ్లాదంగా మారుతాయని చెప్పారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డితో పాటు.. పలువురు ఈ సందర్భంగా కమిషనర్ను కలిసి చెరువును అభివృద్ధి చేయాలని వినతిపత్రాలు అందజేశారు.

**• రామంతాపూర్ చెరువు రూపు మారుస్తాం..**



రామంతాపూర్ చిన్న చెరువు రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపి.. వెంటనే పనులు ప్రారంభిస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అక్కడి స్థానికులకు హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు.. రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీ వాణి హైడ్రా కమిషనర్ను కలిసి చెరువును అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో ఉన్న ఈ చెరువులు వరద కట్టడికి ఎంతో దోహదపడతాయని.. మరీ ముఖ్యంగా మూసీ నదికి ఆనుకుని ఉన్న చెరువులను రక్షించుకుంటే వరదలను చాలా వరకు నియంత్రించవచ్చునన్నారు. నగరంలో దక్షిణ, తూర్పు భాగంలో వరదలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇక్కడ చెరువుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. రామంతాపూర్ చిన్న చెరువు చుట్టూ అనేక నివాస ప్రాంతాలున్నాయని.. భూగర్భజలాలు కూడా కలుషితంగా మారాయని.. ఈ నేపథ్యంలో ఈ చెరువు అభివృద్ధిని వెంటనే చేపడతామన్నారు. చెరువులో పూడికను పూర్తి స్థాయిలో తొలగించి మంచి నీరు చేరేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. వాకింగ్ ట్రాక్లు, పిల్లల ప్లే ఏరియాలు, ఓపెన్ జిమ్ము ఇలా ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చెరువులను అభివృద్ధి చేస్తామన్నారు.

## సోనియాను..
### మర్యాదపూర్వకంగా కలిసిన మధుయాష్కి గౌడ్..

* అధినేత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేత..



న్యూ ఢిల్లీ, డిసెంబర్ 09 (భారత శక్తి) : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మంగళవారం రోజు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యంతో ఉండి దేశానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Mukhteswara Publications, Printed and Published from Sri Mukhteswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.